

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 218 | ది. 3-11-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## రుషికొండపై సీఎం చంద్రబాబు.. నిర్మాణాలు, నిర్వహణ ఖర్చుపై ఆరా



**విశాఖ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటన కొనసాగుతోంది. అనకాపల్లి జిల్లా పర్యటన అనంతరం పరవాడ నుంచి నేరుగా రుషికొండకు చేరుకున్నారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి రుషికొండలో చేపట్టిన నిర్మాణాలను చంద్రబాబు పరిశీలించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో సుమారు రూ.500 కోట్లు ఖర్చు చేసి రుషికొండపై భవనాలు (ఏడు బ్లాక్‌లు) నిర్మించారు. గత నాలుగు నెలలుగా ఇక్కడి భవనాలు, ఉద్యానవనాల నిర్వహణ, విద్యుత్ వినియోగం కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని.. దీనిపై ఒక నిర్ణయానికి రావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

# సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు

## అనకాపల్లి జిల్లా పరవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.860 కోట్లు
- డ్రోన్లతో రోడ్లను తనిఖీ చేస్తాం
- రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి, మంచి రోడ్లూ వస్తాయి
- ఐదేళ్లలో సిమెంట్ రోడ్డు లేని వీధి ఉండదు
- వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం
- రాష్ట్రంలో 76 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు
- రెండున్నర ఏళ్లలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించాం
- వచ్చే ఐదేళ్లలో 1.25 లక్షల కోట్లతో జాతీయ రహదారుల పనులు
- మూలపేట నుంచి కృష్ణపట్నం వరకు తీరం పొడవునా పోర్టుల నిర్మాణం
- ఉద్యోగ కల్పనకు అధిక ప్రాధాన్యత 175 నియోజవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు
- బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తాం, మద్యం విధానంలో రాజీ లేదు
- ఆడబిడ్డలను విలాస వస్తువుగా చూస్తే ఖబడ్దార్
- రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో గుంతలు లేని రోడ్లు కార్యక్రమానికి శ్రీకారం





రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో వున్న రోడ్లన్నింటినీ వచ్చే సంక్రాంతి నాటికి గుర్తులు లేని రహదారులుగా రూపొందిస్తామని రాష్ట్ర ము ఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. సంక్రాంతికి ఇతర ప్రాంతాల నుంచి రాష్ట్రానికి వచ్చేవారు తమ రాష్ట్రంలోని రోడ్డును చూసి గర్వపడే విధంగా రోడ్లు ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.860 కోట్లతో చేపట్టిన గుంతలు లేని రహదారులు కార్యక్రమానికి ము ఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు అనకాపల్లి జిల్లా పరవాడలో శనివారం శ్రీకారం చుట్టారు. వెన్నెలపాలెం జంక్షన్ వద్ద రోడ్డు మరమ్మత్తు పనుల శిలాఫలకం ఆవిష్కరించి తానే స్వయంగా యంత్రాన్ని ఆపరేట్ చేసి రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లు, మౌలిక వసతుల కల్పన కోసం కూటమి ప్రభుత్వం చేపట్టనున్న భవిష్యత్ కార్యాచరణ ను వివరించారు.

**అనకాపల్లి, నవంబర్ 2 (వార్తాప్రభ) :** సంక్రాంతి సమయంలో రోడ్లపైకి డ్రోన్లను పంపించి గుంతలను తనిఖీ చేయిస్తామని చెప్పారు. సకాలంలో రోడ్ల పనులను పూర్తి చేయని కాంట్రాక్టర్లను వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో రోడ్లను నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్రంలోని రోడ్లన్నీ నరకానికి రహదారులుగా తయారయ్యారని ముఖ్యమంత్రి చెప్పారు వీటన్నిటికీ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేసి రెండు నెలల్లో గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దే బాధ్యత రోడ్లు భవనాల శాఖపై పెట్టామన్నారు. రోడ్లు నాగరికతకు చిహ్నమని రోడ్లు బాగుంటేనే పరిశ్రమలు రావడంతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు వచ్చాయని, మంచి రోడ్లు కూడా వస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. అది పరవాడ గ్రామం నుంచే ప్రారంభం అవుతుందన్నారు రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో అన్ని రోడ్ల అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో రు.76 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు ప్రస్తుతం జరుగుతున్నాయని వీటిని రెండున్నర సంవత్సరాల కాలంలో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. దీనికి అదనంగా మరో రూ.50 వేల కోట్ల ఖర్చు చేసి భోగాపురం- మూలపేట, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు, విజయవాడ ఈస్ట్ బైపాస్ వంటి రోడ్లను అభివృద్ధి చేయనున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వచ్చే ఐదు ఏళ్లలో మొత్తం రూ.1.25 లక్షల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం జరగబోతున్నట్టు వెల్లడించారు దేశంలోనే అతిపెద్ద సముద్రతీరం మన రాష్ట్రానికి ఉందని, తద్వారా మూలపేట నుంచి కృష్ణపట్నం వరకు అనేక పోర్టులు వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో రైల్వే రవాణా వ్యవస్థ అభివృద్ధికి కూడా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కోల్ కతా చెన్నై మధ్య నాలుగు లేన్ల రైలు మార్గం ఏర్పాటు కానుందని దీనివల్ల ప్రయాణ సమయం ఆదా కావడంతోపాటు ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అమరావతికి రైలు మార్గం నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే రూ.2500 కోట్లతో మంజూరు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా విశాఖకు రైల్వే జోన్ ఏర్పాటు కావలసి ఉందని గత ఐదేళ్లలో రైల్వే జోన్ కి అవసరమైన భూమిని కేటాయించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా రైల్వే జోన్ ఏర్పాటులో జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే 52 ఎకరాల స్థలాన్ని ముడసరలోవ వద్ద కేటాయించడంతో త్వరలో రైల్వే జోన్ కు శంకుస్థాపన జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు అధికంగా ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు అధిక ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా పారిశ్రామిక పాలసీని రూపొందించామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు ఇంటికో పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దే విధంగా అవసరమైన కార్యాచరణ రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోను ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనున్నామని తద్వారా యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించనునట్టు తెలిపారు. అయా గ్రామంలో లభించే వనరుల ఆధారంగానే చిన్నపాటి వ్యాపారాలు పరిశ్రమలను ఏర్పాటు చేయించే విధంగా చర్యలు చేపడతామన్నారు. వచ్చే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ఎడమ కాల్వ ద్వారా అనకాపల్లి జిల్లాకు నీటిని అందిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పోలవరం నీటిని అందించి అనకాపల్లిని కరువు పేదరికం రహిత జిల్లాగా రూపొందిస్తామన్నారు అనకాపల్లి ప్రజలు నీతికి నిజాయితీకి మారుపేరు అని నిరూపించారని మూడు రాజధానులు అనే పేరుతో మోసం చేయాలని చూసినా మూడు రాజధానులు మాకొద్దు అభివృద్ధి ముద్దు అంటూ తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల మనోభావాలకు సంబంధించిన ప్రాజెక్ట్ అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు దీనిని లాభాల బాటలోకి నడిపే విధంగా అవసరమైన చర్యలు చేపట్టేందుకు కేంద్రంతో చర్చిస్తామన్నారు రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో గ్రామాల్లో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపత్తనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్డు లేని వీధి అనేది లేకుండా చేస్తామన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో 24 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను నిర్మించిన విషయాన్ని గుర్తు చేస్తూ వచ్చే ఐదేళ్లలో అన్ని రోడ్లను సిమెంట్ రోడ్లుగా మారుస్తామన్నారు. త్వరలోనే డ్వాక్రా మహిళలకు డ్రోన్లు అందజేయనున్నామని వాటిని వినియోగించి రైతుల పంట పొలాల్లో పురుగు మందులు చల్లించే విధంగా చర్యలు చేపడతామన్నారు. నాలెడ్జ్ ఎకానమీలో ఆడబిడ్డలే పై స్థానంలో ఉండేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. మహిళలు ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు మహిళను విలాస వస్తువుగా భావించే వారికి కఠిన దండన తప్పదని పేర్కొంటూ ఖబర్దార్ అని హెచ్చరించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సీసీటీవీ కెమెరాలో ఏర్పాటు చేసి మహిళలపై అకృత్యాలను నిరోధించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

## ఏ భాజపా పాలిత రాష్ట్రంతో పోల్చినా మాదే రికార్డు.. మోదీ విమర్శలకు రేవంత్ రిప్లై



**హైదరాబాద్,నవంబర్ 2 (వార్తాప్రభ) :** ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు. "అధికారంలోకి వచ్చిన 2 రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల సదుపాయాన్ని అమల్లోకి తీసుకొచ్చాం. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు రూ.3433 కోట్లు ఆదా అయింది. ఏడాది కాకముందే దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ అమలు చేశాం. 22 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. ఇందులో భాగంగా కేవలం 25 రోజుల్లోనే రూ.18 వేల కోట్లు జమ చేశాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాం. భాజపా పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ ధరలు అధికంగా ఉన్నాయి. తెలంగాణలో రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఇప్పటివరకు 43 లక్షల మందికి సిలిండర్ పథకం ద్వారా లబ్ధి చేకూరింది. అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం. గ్రూప్స్ పరీక్షలను రెగ్యులర్గా నిర్వహిస్తున్నాం. 11 నెలల్లోనే 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాం. నియామకాల్లో ఏ భాజపా పాలిత రాష్ట్రంతో పోల్చినా మాదే రికార్డు. హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. మూసీ పునరుజ్జీవానికి నడుం బిగించాం. కబ్జాకు గురైన నీటి వనరులను సంరక్షిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్ ఖరారు చేస్తున్నాం. స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నాం." అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలి

- భూసేకరణ కోసం ప్రత్యేక సర్వే టీంలు
- ఇప్పటి వరకు జరిపిన భూ సేకరణ 6,234.91 ఎకరాలు
- ఇంకా సేకరించాల్సింది 993 ఎకరాలు
- ప్రాజెక్ట్ పూర్తయితే సాగులోకి 3.28 లక్షల కొత్త ఆయకట్టు
- 550 చెరువులకు సమృద్ధిగా నీరు
- అదనంగా 1.16 లక్షలకు సాగునీరు
- యుద్ధ ప్రాతిపదికన భూసేకరణకు నిర్ణయం
- సీతారామ లిఫ్ట్ నిర్మాణంపై జలసౌధలో సమీక్ష
- పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు రావు



**ఖమ్మం,నవంబర్ 2 (వార్తాప్రభ) :** భద్రాద్రి కొత్తగూడెం, మహబుబాద్ జిల్లాలో సాగు నీరు, త్రాగునీటితో పాటు పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకుద్దేశించబడిన సీతారాం లిఫ్ట్ ప్రాజెక్టు ను వేగవంతంగా పూర్తి చేసేందుకు రూట్ మ్యాప్ రూపొందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు అవసరమైన భూసేకరణ కోసం ప్రత్యేక సర్వే టీం లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సీతారాం లిఫ్ట ప్రాజెక్ట్ నిర్మాణపు పనులపై శనివారం రోజున ఎర్రమంజిల్ కాలనీ లోని జలసౌధ లో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,నీటిపారుదల శాఖా ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ యన్ సి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జులై 2025 లక్ష్యంగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలి అన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అన్నారు. అందుకు గాను అవసరమైన భూసేకరణకు గాను ప్రత్యేకంగా సర్వే బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి గాను 6,234.91 ఎకరాల భూమికి సేకరించి నట్లు ఆయన వివరించారు. ఇంకా సేకరించాల్సింది 993 ఎకరాలు ఉందన్నారు. అందు కోసం సత్వరమే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రాజెక్ట్ పూర్తి అయితే 3.28 లక్షల కొత్త ఆయాకట్టు సేద్యంలోకి వస్తుందన్నారు. 550 చెరువులకు సమృద్ధిగా నీరు చేరుతుందన్నారు. తద్వారా అదనంగా మరో 1.16 లక్షల ఏకరాలు సేద్యంలోకి వస్తుందన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్ట్ పై 6,401.95 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఆయన తెలిపారు. యుద్ధ ప్రాతి పదికన ఈ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

## తెలంగాణ సీఎం మార్పు వార్తలపై మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, నవంబర్ 2 (వార్తాప్రభ) :** తెలంగాణలో సీఎం మార్పుపై గతకొద్ది రోజులుగా జరుగుతున్న ప్రచారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ సీఎం మార్పు ఉండదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని తెలిపారు. ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏమైనా చిన్న చిన్నవి ఉంటే అవి టీ కప్పులో తుఫాను మాత్రమే అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. మంత్రి ఇంకా మాట్లాడుతూ.. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తామన్నారు. గ్రామ సభలు పెట్టి ఇండ్లను మంజూరు చేస్తామని.. నాలుగు విడతల్లో 5 లక్షలు పేమెంట్ చేస్తామన్నారు. ఫౌండేషన్ లెవల్‌కు లక్ష, లెంటల్ లెవల్‌కు 1.25 లక్షలు, స్లాబ్ లెవల్‌కు 1.75 లక్షలు, పూర్తి అయ్యాక లక్ష చెల్లిస్తామన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం ఉంటుందన్నారు. సొంత స్థలంలో ఇండ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసి నిర్మాణం మొదలు పెట్టిన ఇండ్లకు కూడా సహాయం చేస్తామన్నారు. ఈ నెల 20లోపు ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారుల జాబితాను పంపిస్తాయన్నారు.

## దీపం 2.ఓ పథకం పేద మహిళలకు వరం.. హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

- మహిళల అభ్యున్నతికి, సాధికారతకు కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం

: పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్



**తిరుపతి,నవంబర్ 2 (వార్తాప్రభ) :** పేదల సమస్యలు అర్థం చేసుకున్న మన కూటమి ప్రభుత్వంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయాలని నిరంతరం కృషి చేస్తున్నారని దీపం - 2 పథకం అమలు ద్వారా పేద మహిళలకు భరోసా కల్పించేలా సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక చెన్నా రెడ్డి కాలనీ మునిసిపల్ ప్రైమరీ స్కూల్ ఆవరణ నందు ఏర్పాటు చేసిన దీపం 2 కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించుకోడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కూపంలో నెట్టి వేశారని అన్నారు. గౌ. ముఖ్యమంత్రి పేద మహిళలు కట్టెల పొయ్యితో వంట చేయడం వలన వారికి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయనే ఉద్దేశ్యంతో వారికి ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు దీపం 2 పథకం కింద లబ్ధి చేకూరుస్తున్నారని తెలిపారు. గతంలోనే 2014-19 సం.లో కూడా దీపం పథకం కింద పేద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దీపావళి పండుగ కానుకగా దీపం 2. ఓ పథకాన్ని నిన్న ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా నుండి ప్రారంభించారని, ఆ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఈ పథకం పట్ల ఎంతో హర్షం వ్యక్తం చేశారని అన్నారు. మన రాష్ట్రంలో కోటి యాభై లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఉన్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనంత ఎక్కువగా పెంచిన పెన్షన్లు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ కార్యక్రమం కింద అందిస్తున్నామని, ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ అమలులో భాగంగా అన్నీ ప్రణాళికా బద్ధంగా చేపడుతున్నామని, విపక్షాలు చేస్తున్న ఆరోపణలు తిప్పి కొట్టాలని సూచించారు. యాక్టివ్ గ్యాస్ కనెక్షన్ కలిగి మరియు తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్ ఉన్న ప్రతి ఒక్క వినియోగదారులు ప్రభుత్వం వారు ప్రకటించిన మూడు ఉచిత సిలిండర్ల పథకానికి అర్హులని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం లో భాగంగా దీపం- 2 పథకంలో ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల ను ప్రభుత్వం పేద ప్రజలకు అందించనున్నదని, ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకొనే లబ్ధి దారులకు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాలకు 24 గం.ల నుండి 48 గంటల్లో జమకానున్నద న్నారు. ఈ పథకం కింద 2024-25 సంబంధించి మొదటి ఉచిత గ్యాస్ పొందేందుకు మార్చి 31, 2025 వరకు లబ్ధిదారులు నమోదు చేసుకోవచ్చని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రెండవది వచ్చే ఏడాది ఏప్రిల్ నుండి జూలై లోపు బుకింగ్ చేసుకోవాలని, మూడవది ఆగస్టు1 నుండి నవంబర్ 31 లోపు పొందాలని, వెరసి మొత్తం సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తోందని అన్నారు. దీపం -2 పథకం పేద మహిళలకు వరంగా అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారని అన్నారు. మహిళల ఆరోగ్య పరిస్థితిని మార్చేందుకు, మహిళల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దీపం పథకాన్ని తీసుకొచ్చాం అని తెలిపారు.

## కాంగ్రెస్ కూటమి గెలుపుతోనే రాజ్యాంగ పరిరక్షణ

- జార్ఖండ్ ఎన్నికల్లో డిప్యూటీ సీఎం బిజీ బిజీ



**హైదరాబాదు,నవంబర్ 2 (వార్తాప్రభ) :** ఈ దేశంలో, జార్ఖండ్ రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణకు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల గెలుపు అనివార్యమని ఏఐసిసి సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపెనర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన జార?ండ్ రాష్ట్రంలోని రామ్ గడ్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. శనివారం రాంఘడ్ నియోజకవర్గంలోని దుల్మి, చిత్తార్పూర్, గోలాస్ బ్లాక్ లలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇంటింటి ప్రచారం ,బూత్ లెవల్ మీటింగ్స్ ఏర్పాటు,సోషల్ మీడియా ప్రచారం వంటి అంశాలపై స్థానిక బ్లాక్ కాంగ్రెస్ నేతలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. రాంఘడ్ అసెంబ్లీ నియోకవర్గ నుండి కాంగ్రెస్ అభ్యర్థి మమతా దేవి నీ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ, భావ ప్రకటన, అంతస్తుల్లోనూ అవకాశాల్లోనూ సమానత్వం ఉండాలని రాజ్యాంగాన్ని రచించుకొని శాసనంగా రూపొందించుకున్నామని ఆ లక్ష్యం అందరికీ అందాలంటే ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల గెలుపు కీలకమని పార్టీ నేతలకు సూచించారు. గత మూడు రోజులుగా డిప్యూటీ సీఎం ఝూర?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో బిజీబిజీగా గడిపారు. మొదటిరోజు స్థానిక పిసిసి నేతల తో సమావేశమై రామ్ గడ్, బొకారో నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. స్థానిక డిసిసి అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ నేతలతో సమావేశాలు నిర్వహించారు. రెండో రోజు రాంచీలో aicc జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ తో కలిసి జార?ండ్ రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ కూటమి మేనిఫెస్టో పై కెసి వేణుగోపాల్ తో పాటు స్థానిక నేతలతో కలిసి కసరత్తు చేశారు. శనివారం రామ్ గాడ్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని దుల్మీ, చిత్తర్ పూర్, గోలాస్ బ్లాక్ లో పర్యటించి స్థానిక నేతలకు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం తో పాటు ఏఐసీసీ మెంబర్ సుధాకర్ రెడ్డి,మైనారిటీ సెల్ అధ్యక్షులు తారిఖ్ అన్వర్, కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు షాజాద్ అన్వర్,రాంఘర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజరంగ్ మహతో, జిల్లా అధ్యక్షుడు మున్నా పాశ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డ్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్పీకి వినతి పత్రం

● హెూంగార్డ్స్ ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకి తమ సమస్యల పరిష్కారానికై వినతిపత్రం శనివారం అందజేసిన జిల్లా హెూంగార్డ్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూనిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ,శాంతిభద్రతల పరిరక్షణ కోసం పాటుపడే పోలీసులకు సహాయకారులుగా పనిచేసే హెూంగార్డు ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. హెూంగార్డు ఆఫీసర్స్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లాలోని ఆస్పత్రుల్లో,విద్యా సంస్థల్లో ఫీజుల రాయితీ గురించి యాజమాన్యాలతో చర్చిస్తామని తెలియజేసారు.జిల్లాలో పనిచేసే హెూంగార్డ్ ఆఫీసర్స్ అందరూ క్రమశిక్షణతో,సమయపాలన పాటిస్తూ తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.ఉద్యోగ పరంగా మరియు వ్యక్తిగత పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,ఎంటిఓ సుధాకర్, హెూంగార్డ్స్ అసోసియేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో గణేష్



**తొర్రూర్ నవంబర్ 2 (వార్తా ప్రభ)** నూతన ఆర్డిఓ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝూన్సీ రెడ్డిని శనివారం తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆర్డీవో గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశస్విని ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశలో అధికారిగా మంచి మన్ననలు పొందాలని ఆమె సూచించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ ప్రజల యొక్క అభివృద్ధికి తోడ్పాటును అందించాలని తెలిపారు.

## శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం లో నిత్య అన్న సమారాధన కార్యక్రమం



**కూకట్ పల్లి,నవంబర్2 (వార్తాప్రభ):**కేపి.హెచ్.బి కాలనీ, రోడ్డు నెంబర్ 2 లోని, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ సాయి మణికంఠ భక్త సమాజం నేతృత్వంలో నేటి నుంచి 14వ అయ్యప్ప స్వాములకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎల్ నాగేశ్వరరావు, ఎల్ రాజా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ప్రతిరోజు అయ్యప్ప భక్తులకు ఈ బిక్ష కార్యక్రమాన్ని చేపట్టేందుకు అన్ని విధాలుగా ఏర్పాటు చేశామని అన్నారు. చుట్టుపక్కల ఉండేవారు వచ్చి భిక్ష చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాపీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సంస్థ వాయుపుత్ర సెల్ఫ్ డ్రైవ్ కార్స్ మరియు వెబ్సైట్‌ను ప్రారంభించిన నక్క ప్రభాకర్ గౌడ్,

**కీసర, నవంబర్, 02:(వార్తా ప్రభ)** మేడ్చల్ నియోజకవర్గం మైసమ్మగూడ లో హ్యాపీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సంస్థ వాయుపుత్ర సెల్ఫ్ డ్రైవ్ కార్స్ వెబ్సైట్ ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, హ్యాపీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ అండ్ ఫౌండర్ టి. క్రాంతి కుమార్, హ్యాపీ గ్రూప్స్ ఆఫ్ కంపెనీస్ రీజనల్ మేనేజర్ పిట్టల ఈదయ్య, మరియు హెచ్ టెక్ సొల్యూషన్ ఆఫీస్ స్టాఫ్ మైసమ్మగూడా మాజీ సర్పంచ్ బేరి ఈశ్వర్, కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ మరియు గడిల కృష్ణ రెడ్డి పాల్గొని మేడ్చల్ నియోజకవర్గం మైసమ్మగూడ లో నూతన 2.0 బ్రాంచ్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.



# ఉత్పత్తి, రక్షణ సింగరేణికి రెండు కళ్ళు!!

● అక్టోబర్ నెలలో 89% బొగ్గు ఉత్పత్తి
● క్షేత్రస్థాయిలో సిఎస్ఆర్ నిధులతో విధులు
● సింగరేణి రామగుండం రీజియన్ వన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్




**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)** ఉత్పత్తి, రక్షణ సింగరేణికి రెండు కళ్ళు అని అభివర్ణించారు రామగుండం రీజియన్ వన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు శనివారం జీఎం కార్యాలయంలో సాధారణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి గత అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను ఇతర అంశాలను వెల్లడించారు జనరల్ మేనేజర్. వర్షాకాలం నేపథ్యంలో ఉత్పత్తి విషయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను అక్టోబర్ మాసంలో పుంజుకుని 89% ఓపెన్ కాస్ట్, అండర్ గ్రౌండ్ బొగ్గు గనుల ద్వారా సాధించామని తెలిపారు. క్షేత్రస్థాయిలో సిఎస్ఆర్ నిధులను వినియోగించి విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాంత అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు కార్యక్రమాలు చేపట్టడం కోసం సింగరేణి క్వార్టర్లను కూల్చి వేస్తున్నట్లు తెలిపారు. సహకరిస్తున్న కార్మికులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మైక్రో, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఉచితంగా శిక్షణ అందించడానికి సింగరేణి సంస్థ ద్వారా సంప్రదింపులు జరిపాయని చక్కటి అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని తెలిపారు. జిఎంఆర్ ఫౌండేషన్ అందిస్తున్న శిక్షణలో యువతి యువకులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయి అని అన్నారు. మీడియా సమావేశంలో యస్.ఓ.టు. జిఎం రామ్ మోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, అధికారులు చిలుక శ్రీనివాస్, ఆంజనేయ ప్రసాద్, ధన లక్ష్మి బాయి, మోహన్ రావు, ఆంజనేయులు, శ్రీనివాస్, వీరా రెడ్డి, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణనకు ఏర్పాట్లు ముమ్మరం!!

● సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితుల సేకరణ
● సమగ్ర కుల గణనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి ● పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి: నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)**సమగ్ర కుల గణనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి అని కోరారు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ మేరకు శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రాజ్ ఠాకూర్ అధ్యక్షతన సమగ్ర కుటుంబ సర్వే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....సమగ్ర కుటుంబ సర్వేతో అందరి సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయన్నారు. సమగ్ర కులగణనకు ఏర్పాట్లు ముమ్మరం చేశామని చెప్పారు. నవంబర్ 6వ తేదీ నుంచి సర్వే ప్రారంభం కానున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో అన్ని పథకాలకు ఈసర్వే దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ఈ సర్వే సమాచారం సేకరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య, పలువురు కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి రైతులు సీసీఐ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

● దళారులను నమ్మి మోసపోవద్దు
● సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)**సుజాతనగర్,సీసీఐ ద్వారా రైతులు తమ ప్రత్తిని అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధరను సద్విని చేసుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారుశనివారం సుజాతనగర్ మండలంలోని దేలమడుగు గ్రామంలో మంజిత్ కాటన్ జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూప్రభుత్వం మద్దతు ధర 7521 ఉందని రైతులు తేమ శాతం తక్కువగా ఉండేలా చూసుకోవాలి అని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారురైతులను తేమ శాతం పేరుతో రైతులను వెనక్కి పంపించకుండా ఇబ్బందులకు గురి చేయవద్దని మార్కెట్ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధ్యత వహించాలని సూచించారు జిల్లాలో 4 కొనుగోలు కేంద్రాలలో మన ప్రాంతంలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారురైతు వేదికలలో రైతు సమస్యలపై మాట్లాడేటప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ రైతు సమస్యలపై చర్చించాలన్నారు సీసీఐ కేంద్రంలో తెలుగులో మాట్లాడే సి సి ఐ అధికారులను నియమించాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారుకార్పొరేషన్ ప్రక్రియ జరగడం సంతోషకరమని దాని వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారుఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు సొసైటీ చైర్మన్ మండే హనుమంతురావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ తాసిల్దార్ శిరీష ఏవో నర్మదా ఎంపీడీవో భారతి సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాములు నాయకులు తాళ్లూరి ధర్మారావు తాళ్ల వెంకటేశ్వర్లు వీర్ల మల్లేష్ బొడ్డు కేశవరావు రైతులు తదితరులు పాల్గొన్నారు

# యాదవుల దీర్ఘకాలిక కలను సాకారం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

● యాదవుల ఐక్యత, పాడిపంటలు, పశు సంపదను ప్రతి బింబిస్తూ ప్రతీ ఏటా నిర్వహించేవి సదర్ ఉత్సవాలు ● సదర్ పండుగ ప్రభుత్వ పండుగగా జి. ఓ.ఇవ్వటం పట్ల హర్షం ● టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి,నవంబర్2(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ లో కొరమ్స్ సదర్ సయ్యటా ఆధ్వర్యంలో మరియు మూసాపేట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సదర్ అనేది యాదవుల ఖాదర్ అని, అందుకే ప్రతీ దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాల సమ్మేళనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడం హర్షణీయమని అన్నారు. యాదవుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు దశాబ్దాలుగా సదర్ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.యాదవుల ఐక్యత, పాడిపంటలు,పశు సంపదను ప్రతి బింబిస్తూ ప్రతీ ఏటా యాదవులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించే సదర్ పండుగ ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.ఆ కృష్ణుని ఆశీస్సులతో యాదవ సోదరులు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పులి శ్రీకాంత్ పటేల్, ఐలయ్య యాదవ్,ఎల్లేష్ యాదవ్,అనిల్ యాదవ్,శేఖర్ గజానంద్,వెంకటేష్ యాదవ్,కర్క పెంటయ్య,ఐఎన్ టియుసి నాయకులు నరసింహయాదవ్, మల్లేష్ యాదవ్,గణేష్ యాదవ్, వేంకటేష్ మరియు పెద్ద ఎత్తున యాదవ సోదరులు పాల్గొన్నారు.

### శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే

## చామకూర మల్లారెడ్డి,



**జవహర్ నగర్, నవంబర్, 02:( వార్తా ప్రభ,**జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ లోని శ్రీ ఆర్యవైశ్య సంఘం వారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం విగ్రహ ప్రతిష్టకు కార్యక్రమనికి స్థానిక శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి చామకురా మల్లా రెడ్డిని సగౌరవంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమనికి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ మునిగల సతీష్ కుమార్, ఆర్యావైశ్య సంగం అధ్యక్షులు రవీందర్ గుప్త, ప్రధాన గౌరవ అధ్యక్షులు గౌరీశెట్టి బ్రాద్రేష్ గుప్త, సహా కోశాధికారి చంద్ర శేఖర్ గుప్త, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం.

**కూకట్ పల్లి,నవంబర్2(వార్తాప్రభ):**కార్తీక మాసం సందర్భంగా శనివారం రోడ్ నెంబర్ 2 సాయిబాబా మందిరంలో ఆధ్వర్యంలో



ఫౌండర్ ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎల్ నాగేశ్వర రావు, ఎల్ రాజు శ్రీ సాయి మణికంఠ భక్త సమాజం వారు 14 సంవత్సరాల నుండి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ఈనెల నవంబర్ 2 తేదీ నుండి జనవరి 5 వరకు స్వాములకు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్ల శంకర్,ఆడబల షణ్ముఖ,గడ్డం వీర, వెంకట్,సూర్య,మరియు భక్తులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# ప్రజా రక్షణ పోలీస్ ప్రథమ కర్తవ్యం!!

● బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే "కిక్కు" వదిలిస్తాం
● డ్రోన్, డీజేలపై నిషేధాజ్ఞలు, చట్టపరమైన చర్యలు
● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజా రక్షణ పోలీస్ ప్రథమ కర్తవ్యం అని తెలిపారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు శనివారం పత్రిక ప్రకటనలో పలు ఆంక్షల వివరాలను వెల్లడించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజల ప్రశాంతతకు భంగం కలిగిస్తే "కిక్కు" వదిలిస్తాం అని హెచ్చరించారు. అనుమతి లేని డ్రోన్, డీజేలపై నిషేధాజ్ఞలు, చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులకు గురి అయితే అత్యవసర పరిస్థితులలో డయల్ 100 చేసి ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు.

## లంబాడీ హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండలంలో లంబాడీ హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశంలో నిర్వహించారు అనంతరం నూతనకమిటీ ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షుడుగా.భూక్యా కుమార్ నాయక్. మండల ఉపాధ్యక్షులు. భూక్యా రామారావు. మండల ప్రధాన కార్యదర్శి. బానోత్ దేవుజ్య లను ఎన్నుకోవడంతో వారికి ఎల్, హెచ్, పి, ఎస్, భద్రాదికొతగూడెం జిల్లా కన్వీనర్ భూక్య మంగిలాల్ నాయక్ చేతులు నియామక పత్రాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ.రాష్ట్ర కమిటీ ఆదేశాలతో భద్రాది కొత్తగూడెం జిల్లా అన్ని మండల కమిటీ ని ఏర్పాటు చేయాలని అన్నారు ఎల్, హెచ్,పి,ఎస్, రాష్ట్ర అధ్యక్షుడు. మూడవత్ రాంబాల్ నాయక్.ఆదేశాలతో ఎల్, హెచ్,పి,ఎస్ జాతీయ వ్యవస్థపాక అధ్యక్షుడు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆశయాలను ముందుకు సాగాలని అన్నారు ఎల్, హెచ్,పి,ఎస్, .గిరిజన సమస్యలపై రాజీ లేని పోరాటం చేయాలని. గోర్ బొలి భాషను భారత రాజ్యాంగం 8 వ షెడ్యూల్ లోచేర్చాలని. జీవో నెంబర్ 29 ను వెంటనే రద్దు చేయాలని. జీవో నెంబర్.03 వెంటనే పునరుద్ధరణ చేయాలని 1/70యాక్ట్ ఏజన్సీపిసా చట్టాన్ని అమలు చేయాలనీ అన్నారు ఛలో హైదరాబాద్ డిసెంబర్ 22 నా జరిగే గిరిజన గర్జన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బిక్షపతి నాయక్, రవి నాయక్,భూక్యా తులసి నాయక్. హీరోలాల్ నాయక్. రామారావు. రవి నాయక్. రాజేష్ నాయక్. బానోత్ రవి నాయక్. హత్తి రామ్ నాయక్. నవీన్ నాయక్. నాగేష్ నాయక్. సాయిరాం నాయక్. తదితరులు పాల్గొన్నారు

## శిల్పారామం లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,నవంబర్ 2 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం కూచిపూడి ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.తాళ్ తరంగ్ నర్తకీమణులు గోపిక మోహన్,ఆర్ద్ర,స్వాదన,అస్వతే,అపర్ణ లు భరతనాట్య ప్రదర్శనలో ప్రదర్శించిన అంశాలు భరతనాట్య కీర్తనం,వర్ణం,మాతే.కూచిపూడి నృత్య ప్రదర్శనలో అరుణోదయ కళా సమితి లత మంజూష గౌతన శిష్య బృందం వర్ష,సహస్ర,పంట శ్రీ,నిత్యా,దీక్షిత,సింధు, మానస,విజయ మొదలైన వారితో తో వినాయక స్తుతి, జతి స్వరం,అయిగిరి నందిని, తరంగం,అష్టలక్ష్మి,అన్నమాచార్య కీర్తన,స్వాగత నృత్యం,తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.



# ఎడిటోరియల్

## గ్యారంటీలకు గ్యారంటీ లేదా..? కర్ణాటకలో ఫెయిల్.. మరి తెలంగాణలో..!

రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీలు ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇస్తుంటాయి. ప్రజలను ఆకట్టుకునేలా పథకాలకు రూపకల్పన చేసి అమలుసాధ్యం కాని వాటిని కూడా మేనిఫెస్టోలో చేర్చుతుంటాయి. వాటికి ఆకర్షితులైన ప్రజలు ఆ పార్టీని ఆదరించి గద్దెనెక్కించడం ఆనవాయితీ వస్తోంది. కానీ.. ఇక్కడే అసలు సీన్ మొదలవుతోంది. బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఇచ్చిన హామీల అమలులో పార్టీలు చతికిలపడుతున్నాయి. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను తలచుకుంటూ అధికారం చేపట్టాక తలలు పట్టుకుంటున్నారు. ఉచిత హామీలపై ఇప్పటికే దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అటు సుప్రీంకోర్టులోనూ పలు పిల్స్ దాఖలు కాగా.. వాటిపైనా విచారణలు నడుస్తున్నాయి. మరోవైపు.. ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఉచిత హామీలను మొదటి నుంచి వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ఉచిత హామీలతో దేశ, రాష్ట్ర అభివృద్ధికి విఘాతం అని ఆందోళనలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. నిన్న కూడా ట్వీట్ ద్వారా ఉచిత హామీలపై కీలక వ్యాఖ్యలు చేశారు మోడీ. కాంగ్రెస్‌పై మండిపడ్డారు. 'నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా వాళ్లు ఇచ్చిన గ్యారంటీలు నెరవేరలేదు. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అభివృద్ధి, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారాయి' అని పేర్కొన్నారు. అంతకుముందు ఎన్నికల సందర్భంలోనూ తాము ఉచిత హామీలకు వ్యతిరేకమని మోడీ ప్రకటించారు. తాజాగా.. కర్ణాటకలోని గ్యారంటీలు దేశవ్యాప్త చర్చకు దారితీశారు. అక్కడ ఇచ్చిన ఐదు హామీలను అమలు చేయలేక కర్ణాటక ప్రభుత్వం ఆపసోపాలు పడుతోంది. ఇచ్చిన హామీల్లో నుంచి ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్‌ను ప్రారంభించింది. అక్కడ కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టాక నెలన్నర రోజులకు ఈ పథకం ప్రారంభమైంది. అయితే.. ఆరు నెలలైనా గడవకముందే ఆ స్కీమును నిలిపేసేందుకు సిద్ధమైంది. గత మేలో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఎన్నికలకు ముందు శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పేరిట మహిళలకు కుటుంబ పెద్దలకు నెలకు రూ.2,000, గృహ జ్యోతితో మహిళలకు నెలకు రూ.2,000 ఇచ్చేలా హామీలను ఇచ్చింది. అలాగే.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అన్న భాగ్యతో కుటుంబంలోని ప్రతి సభ్యునికి నెలకు 5 కిలోల బియ్యం, యువ నిధితో గ్రాడ్యుయేట్లు మరియు డిప్లొమా హోల్డర్లకు నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు హామీ ఇచ్చింది. అయితే.. అధికారం చేపట్టాక అక్కడ నెల రోజుల తరువాత ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. కానీ.. అప్పుడే ఆ పథకానికి మంగళం పాడేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధపడింది. ఆర్థిక వనరుల ఇబ్బందులతో ఆ పథకానికి స్వస్తి పలికేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంతో అక్కడ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం రద్దయ్యే అవకాశాలే కనిపిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కూడా ఆ ప్రభుత్వంపై సీరియస్ అయ్యారు. బడ్జెట్‌ను అనుసరించి హామీలు ఇవ్వాలని వార్నింగ్ ఇచ్చారు. అందుకే మహారాష్ట్రలో ఉచిత హామీలకు పోవడం లేదని తేల్చిచెప్పారు. కర్ణాటక 2023-24కి బడ్జెట్ రూ.3,12,708 కోట్లు సవరించిన అంచనాల ప్రకారం కాగా, 2024-25 కోసం కర్ణాటక రాష్ట్ర బడ్జెట్ మొత్తం వ్యయం రూ.3,71,383 కోట్లుగా నిర్ణయించారు 2024-25లో శక్తి, గృహజ్యోతి, గృహ లక్ష్మి, యువ నిధి, అన్న భాగ్య అనే ఐదు హామీ పథకాల అమలు కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రూ.52,000 కోట్లు కేటాయించారు. కానీ.. బడ్జెట్‌కు అనుగుణంగా రాబడి లేకపోవడంతో ఒక పథకానికి మంగళం పాడేందుకు సిద్ధపడింది. ఇక.. తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఆరు గ్యారంటీలను ప్రకటించింది. వాటితోపాటే రైతు డిక్లరేషన్ అని, బీసీ డిక్లరేషన్ అని అదనంగా కొన్నింటిని ప్రకటించింది. వీటికి ఆకర్షితులైన ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. దాంతో పదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కూడా అధికారం చేపట్టి పది నెలలు గడిచింది. కానీ.. ఇచ్చిన ఆరు గ్యారంటీలు మాత్రం ఇంకా పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. మహాలక్ష్మి స్కీమ్ కింద మహిళలకు ప్రతినెలా రూ.2,000 సాయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తామని ప్రకటించారు. అలాగే.. రైతుభరోసా కింద రైతులు, కౌలురైతులకు ఏటా రూ.15,000 పంట పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000 సాయం, వరి పంటకు ప్రతీ క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారు. గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లు లేనివారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి రూ.5 లక్షల సాయం, ఉద్యమకారుల కుటుంబాలకు 250 చ.గజాల స్థలం కేటాయింపు చేస్తామని హామీ ఇచ్చారు. యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత కింద నెలకు రూ.4,000 చొప్పున పింఛను. రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా అందిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పింది. కానీ.. వీటిలో ఇప్పటివరకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్ పథకాలు మాత్రమే ప్రారంభమయ్యాయి. మిగితా ఇంకా అమలుకు నోచుకోలేదు. ఏమైనా అంటే రాష్ట్ర బడ్జెట్ విషయాలను, గత ప్రభుత్వం చేసిన అప్పులను చెబుతూ వస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2.91 లక్షల కోట్ల బడ్జెట్‌ను సమర్పించింది. రూ.2.2 లక్షల కోట్ల ఆదాయ వ్యయం, రూ.33,487 కోట్ల మూలధన వ్యయంతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే.. కర్ణాటక సీన్ కూడా ఇక్కడ రిపీట్ అవుతుందా అన్న అనుమానాలు తెలంగాణ ప్రజల్లో మొదలయ్యాయి. ఇప్పటికే రైతులకు ఓ సీజన్ ముగిసినా పంట పెట్టుబడి సాయం ఇవ్వలేదు. మహిళలకు నెలకు 2000 స్కీమ్ అమలు కావడంలేదు. ఇలా చాలా వరకు పథకాలు పెండింగులో ఉన్నాయి. అయితే.. బడ్జెట్ అంచనా వేయకుండా హామీలిచ్చి ఇప్పుడు ప్రభుత్వం పెద్దలు తలలు పట్టుకుంటున్నారన్న టాక్ కూడా ఉంది. ఇక ఏపీలోనూ పరిస్థితి అలానే ఉంది. ఎన్నికలకు ముందు కూటమి నేతలు సూపర్ సిక్స్ పేరిట హామీలను గుప్పించారు. కానీ.. ఇప్పుడు వాటిని అమలు చేయడంలో ఒక అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా పింఛన్లు నాలుగు వేలకు పెంపు, అలాగే.. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పేరిట ప్రతీ విద్యార్థి తల్లి ఖాతాలో 20 వేల రూపాయలు వేస్తామని హామీ ఇచ్చింది. అది కూడా ఒక కుటుంబంలో ఎందరు పిల్లలు ఉంటే వారందరికీ ఇస్తామని చెప్పారు. అలాగే అన్నదాత సుఖీభవ స్కీంతో 20వేల రూపాయలు ఇవ్వాల్సి ఉంది. 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు నెలకు 1500 ఇస్తామన్నది మరో పథకం. అయితే.. వీటిలో ఇప్పటి వరకు పెన్షన్లు పెంచగా.. నిన్న ఉచిత సిలిండర్ల పథకాన్ని ప్రారంభించారు.

# "మేడ్"రాష్ట్ర మహాసభ ను విజయవంతం చెయ్యండి

● మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ పిలుపు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని విద్యాధరపురము లోని వర్ల రామయ్య క్యాంపు కార్యాలయం లో మోడల్ అసోసియేషన్ అఫ్ దళిత్ ఎంప్లాయిస్ ఎ. పి "మేడ్" రాష్ట్ర 7వ మహాసభ కరపత్రం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ జాతీయ కార్యదర్శి వర్ల రామయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం "మేడ్" రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ సారధ్యములో జరిగింది .ఈ సందర్బంగా వర్ల రామయ్య మాట్లాడుతూ గత 7సంవత్సరాల నుండి దళిత ఉద్యోగుల కొరకు "మేడ్ " చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు అదే సమయం లో ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం లో "మేడ్ " ద్వారా తన దృష్టికి వచ్చిన దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాను అని అన్నారు "మేడ్" రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ నందు దళిత ఉద్యోగుల సంక్షేమము కొరకు సమస్యల పరిష్కారం కొరకు గుణాత్మక కార్యాచరణ అమలు చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ నందు 26 జిల్లాలో ఉనికి ప్రభావం చూపే స్థాయి లో "మేడ్"ఉన్నది అని అన్నారు. నూతన ప్రభుత్వం లో కూడా గుర్తింపు కలిగి దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తూ ఇంక బలోపేతం చేసుకోని ముందుకు సాగుటకు ఈ నెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు ఎ సి కాలేజీ లోని జె డి శీలం హాల్ నందు "మేడ్"7వ రాష్ట్ర మహా సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వర్ల రామయ్య, నక్కా ఆనంద్ బాబు, తేన్నేటి కృష్ణ ప్రసాద్ బూర్ల రామాంజనేయులు,కత్తేర క్రిస్టినా, పిల్లి మాణిక్యారావు ముఖ్య అతిధులు గా హాజరవు తారు అని తెలిపారు. కనుక రాష్ట్రము లోని దళిత ఉద్యగులు అధిక సంఖ్యలో పాల్గొన్న వలసినదిగా పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంములో "మేడ్"నాయకులు కట్టేపోగు పున్నారావు,గొడుగునూరి బాబు పారి షాలేం రాజు నలుకుర్తి కిరణ్, కొమ్ము మన్మధకుమార్ శాంతి, పద్మతదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ కొరకు ట్రావెల్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం

● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ నవంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ట్రాఫిక్ నియంత్రణ కొరకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో ట్రాఫిక్ సిబ్బంది, ట్రావెల్స్ అసోసియేషన్ సభ్యులతో ట్రాఫిక్ నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను రోడ్డు మీద నిలిపివేయకుండా ప్రజలకు ట్రాఫిక్ సంబంధిత అంతరాయం కలగకుండా ఉండేందుకు, ట్రాఫిక్, విజయవాడ నగరపాలక సంస్థ మరియు ట్రావెల్స్ నుండి సంయుక్తంగా ఈ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రసన్న కుమార్, ఇతర ట్రాఫిక్ సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ బస్ ఆపరేటర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు ఇస్తేనే కాకుండా ఫిర్యాదులు రాకుండా పనిచేయాలి

● ప్రజల సమస్యలను సంయుక్త పరిశీలనతో పరిష్కరించండి

● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల నుండి నిత్యం ఫిర్యాదులు వస్తేనే పనిచేసేలా కాకుండా ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా ఉండేటట్టు పనిచేయాలని, ప్రతి సచివాలయం పరిధిలో నిత్యం పర్యవేక్షిస్తూ సంయుక్త పరిశీలనలో ప్రజల సమస్యలను పరిష్కరించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సచివాలయం సెక్రటరీలతో అన్నారు. శనివారం ఉదయం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 286 సచివాలయాల ప్రణాళిక, శానిటరీ, ఎమినిటీస్, సెక్రటరీలతో సంయుక్త పర్యవేక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత రెండు వారాలుగా చేస్తున్న సంయుక్త పర్యవేక్షణలో సెక్రటరీలు గుర్తించిన సమస్యలేంటి వంటి విషయాలపై చర్చించారు.సంయుక్త పరిశీలన చేస్తున్నప్పటికీ ప్రజలకు ఇంకా సమస్యలు ఎందుకు ఉన్నాయి వంటి విషయాలపై విశ్లేషించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మూడు సర్కిలలోనూ, సర్కిల్ కి ఒక సచివాలయం బృందంతో వారు ఈ సంయుక్త పరిశీలనలో ఏమి గమనించారు ఎటువంటి సమస్యలను పరిష్కరించారు ప్రజల స్పందన ఎలా ఉంది అన్న అంశాలపై అడిగారు. అనధికార కట్టడాలు, ఖాళీ స్థలాలు, వ్యర్థాలను ఇంటి వద్దనే వేరు చేయడం లాంటి విషయాలపై సెక్రటరీలతో చర్చించి ప్రజలకు ప్లాన్ లేనిదే ఇల్లు కట్టరాదని, ఖాళీ స్థలాలలో వ్యర్థాలు వేయకూడదని, తడి చెత్త పొడి చెత్తను ఇంటి వద్ద నీ పేరు చేయడం లాంటి అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. సచివాలయం సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేస్తే ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించగలరని అన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కాదు, ఫిర్యాదులు రాకుండా పనిచేయాలని సచివాలయం సిబ్బందికి స్ఫూర్తిని నింపి, సెక్రటరీలు అందరూ వారి సచివాలయ పరిధిలో ఉన్న సమస్యలపై ఇళ్లపై కచ్చితమైన అవగాహన ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ సిటీ ప్లానర్లు,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, సచివాలయం స్పెషల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ మోసగాళ్ల నుండి మీ ఖాతాదారులను కాపాడండి

**బ్యాంక్ బ్యాంక్ కి తిరిగి మేనేజర్లకు కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ కొండలరావు విజ్ఞప్తి**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మీ మీ ఖాతాదారులను కాపాడ ండంటూ కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ కొండలరావు శనివారం తన పరిధిలో ఉన్న బ్యాంక్ మేనేజర్లను స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఇటీవలే నగర వ్యాప్తంగా ఉన్న బ్యాంక్ మేనేజర్లు తో నగర సి పి ఎస్ వి రాజశేఖర్ బాబు అవగాహన సదస్సు నిర్వహించిన విషయం తెల్సిందే.ఐతే సి పి అదేశాలు మేరకు సి ఐ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎక్కువ మొత్తంలో నగదు బదిలీ చేస్తున్న ఖాతాదారుల నుండి వారు ఏ పరిస్థితుల్లో ఎవరికి నగదు బదిలీ చేస్తున్నారో వివరాలు తెలుసుకోవాలని ఈ ఆరాలు ఎందుకు తెస్తున్నామో ముందుగా వారికి చెప్పాలని, నగదు బదిలీ కి వారిచ్చిన సమాధానం సహేతుకంగా వుందని నిర్ధారణ అయ్యాకే నగదు బదిలీ చేయాలని సి ఐ బ్యాంక్ మేనేజర్లకు వివరించారు.దేశంలో ,రాష్ట్రంలో రాను రాను సైబర్ నేరస్తుల ఆర్థిక దోపిడీలు ఎక్కువ అవుతున్నాయి. నేరాలు జరిగాక వచ్చిన పిర్యాదులు నమోదు చేసుకొన్నాగాని బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడంలేదు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్థిక నేరగాళ్లు తప్పించుకు తిరుగుతున్నారు. అందుకే ఇతర రాష్ట్రాలకు చెందిన సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ఖాతాదారులను కాపాడండని సి ఐ కొండలరావు వారికి హితవు చెప్పారు.అలాగే ఖాతాదారులకు ఫోన్ నెంబర్ 1930 ని ఎలాంటి సందర్భాల్లో ఎలా ఉపయోగించు కోవాలో వివరించాలని సి ఐ బ్యాంక్ మేనేజర్లకు తెలిపారు.



# కోడూరులో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కేంద్రం ఏర్పాటు



**కోడూరు, నవంబర్ 2 (వార్తా ప్రభ)** కోడూరు ప్రధాన సెంటర్లో కోడూరు టీడీపీ, జనసేన నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ పట్టభద్రుల ఉజ్వల భవిష్యత్తు కొరకు కూటమి సమర్థ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శాసన మండలికి ఎంపిక కావాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. నేటినుంచి ఈనెల ఆరవ తారీఖు వరకు ఈ ఓట్ల నమోదు కేంద్రం కొనసాగుతుందని కోడూరు మండలంలోని పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండే శ్రీనివాసరావు, పూత బోయిన శ్రీనివాసరావు, వేములపల్లి రాజేష్, ఉల్లి శేషగిరిరావు,గాదె రమేష్, గోగినేని సోమశేఖరరావు, పిల్లి మల్లికార్జున రావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, కాగిత ప్రసాద్,ఆపికట్ల రవీంద్ర మహమ్మద్ ఇమ్రాన్, ఎలవర్తి వెంకటేశ్వరరావు మేడా శివాజీ తదితరులు పాల్గున్నారు.

# అంబేడ్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపి...

**ఉరవకొండ: నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉరవకొండలోని అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలను శనివారం ఎంపీపీ వెలిగొండ నరసింహులు సందర్శించారు.

# నేడు ఎస్. హెచ్ .ఓ. లో గుండెజబ్బుల ఉచిత వైద్య శిబిరం

**గుంటూరు టౌన్ నవంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ మధుమేహం నిరోధక మాసం సందర్భంగా .....ప్రతి ఆదివారం ఒక స్పెషలిస్టుతో ఉచిత వైద్య శిబిరాలు, శాస్త్రి యఅవగాహన సభలలో భాగంగా.... ఎస్ .హెచ్. ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 3వ తేదీఆదివారం గుండె జబ్బుల పై శాస్త్రియ అవగాహన సభ, ఉచిత వైద్య సలహా శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి. సేవకుమార్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరు రమేష్ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు గుంటూరులోని 2/1 బ్రాడీపేట లో గల ఎస్. హెచ్. ఓ. బిల్డింగులో నిర్వహించే ఈ వైద్య శిబిరం, శాస్త్రీయ అవగాహన సభలో గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ నూతక్కి విజయలక్ష్మి పాల్గొంటారన్నారు. వైద్య శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా ఈసీజీ పరీక్ష చేస్తామన్నారు. ఈ ప్రజాహిత అవకాశాన్ని వినియోగించుకొనవల్సిందిగా డాక్టర్ టి.సేవకుమార్ ఎస్. హెచ్ .ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, గుంటూరు వారు కోరారు.

# శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదాన ట్రస్ట్ కి రూ 1,11,116 విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ నవంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ప్రతిరోజూ జరుగుతున్న నిత్యాన్నదాన ట్రస్ట్ కి రామచంద్ర నగర్, విజయవాడ కు చెందిన నందిగం వెంకట రమణ, మధు కుటుంబసభ్యులతో కలిసి శనివారం ఆలయ అధికారులను కలిసి రూ. 1,11,116/-లను విరాళంగా అందజేశారు. అనంతరం వీరికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదార్వచనం కల్పించి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం మరియు చిత్రపటం అందజేశారు.

# నియోజకవర్గంలో గుంతల రహిత రహదారుల రూపకల్పనే లక్ష్యం

**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**





**కనిగిరి నవంబర్ 2 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం గ్రామంలో శనివారం గుంతల రహిత రహదారుల కార్యక్రమాన్ని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ గుంతల రహిత రహదారులు ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రహదారుల గుంతలను పూడ్చే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. నియోజకవర్గంలో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేలా రహదారులను తీర్చిదిద్దుతామని , గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని రహదారులన్నీ గుంతల మయంగా మారాయని, దీంతో ప్రయాణికులు ప్రమాదంలో మృతి చెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఎన్నికల హామీలన్నీ కచ్చితంగా ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు.

# మాముడూరులో పర్యటించిన మంత్రి ఆనం

**గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం...మంత్రి ఆనం**

**చేజర్ల నవంబరు 02 (వార్తాప్రభ)** మండలంలోని మాముడూరు గ్రామంలో రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శనివారం పర్యటించారు. మాముడూరు గిరిజన కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.అలాగే గ్రామంలో వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.స్థానిక నాయకులు ప్రజలు రోడ్ షో ఏర్పాటు చేసి



ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలో గుంటలు పడిన తారు రోడ్డుకి చిప్స్ కంకర వేసి గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ (మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ) కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆత్మకూరు నియోజకవర్గంలో రూ. 3.47 కోట్ల తో 15 ఆర్ అండ్ బి రోడ్డు పనులకు నేటి నుంచి శ్రీకారం చుట్టి ప్రారంభించారు.ఇవన్నీ సంక్రాంతి నాటికి ఏ ఒక్క రోడ్డుపై కూడా గుంటలు ఉండకుండా చేయడమే లక్ష్యంగా పనులు ప్రారంభించామని మీడియా సమావేశంలో మాట్లాడారు.

# బుల్లెట్ పై హెల్మెట్ అవగాహన

● ర్యాలీ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు



**మచిలీపట్నం నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రతి రోజూ శాంతిభద్రతల పర్యవేక్షణలో జిల్లా ను పర్యటించే జిల్లా ఎస్పీ శనివారం ఎండలో బుల్లెట్ బండి ఎక్కారు. ప్రజల్లో అవగాహన కనిపించడానికి ప్రజలతో మమేకమై క్షేత్రస్థాయిలో ప్రచారం చేసారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలలో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో ఎక్కువ మంది యువత హెల్మెట్ ధరించక మృత్యువాత పడుతున్నారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు తప్పక హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారించాలని కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రజలలో అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేస్తూ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ నగర వీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో అనేకమంది పోలీసులు ఉన్న అధికారులు, ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛందంగా పాల్గొన్నారు. హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీ కోనేరు సెంటర్ నుంచి ప్రారంభమై బస్టాండ్ సెంటర్ జిల్లా కోర్ట్ సెంటర్ లక్ష్మీ టాకీస్ సెంటర్ పరాసు పేట సెంటర్ నాయుడు బట్టి సెంటర్ రామానాయుడుపేట బుటాయిపేట సెంటర్ వైపు కొనసాగించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ప్రాణం చాలా విలువైందని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుందని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే యువత ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి క్షేమంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ, నగర డి.ఎస్.పి మహమ్మ ద్ సుభాన్, ఏ ఆర్ డి ఎస్ పి, టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు నభి,పరమేశ్వర రావు ఏఆర్ ఆర్ఐ, సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి దారిన టౌన్ షిప్ పనులు

- అనుమతి లేకుండా రహస్యంగా పనులు చేయిస్తున్న ఏపీ జెన్ కో, ఎన్టీటీపీఎస్ అధికారులు - అడ్డుకున్న సీఆర్డీయే అధికారులు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి):-** అనుమతి లేకుండా, రహస్యంగా టౌన్ షిప్ లోపల చేస్తున్న నిర్మాణ పనులను సీఆర్డీఏ అధికారులు శనివారం నిలిపివేశారు. ఎన్టీటీపీఎస్, ఏపీ జెన్ కో అధికారులు ఏ కాలనీ క్రీడా మైదానం ఎదుట రూ.120 కోట్ల వ్యయంతో ఉద్యోగుల కోసం 2016లో ఐదంతుస్థుల టౌన్ షిప్ నిర్మాణాన్ని ప్రారంభించారు. మొత్తం 7.45 ఎకరాల్లో దాదాపు 80 శాతం టౌన్ షిప్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. అయితే సీఆర్డీఏ నుంచి ఎలాంటి ప్లాన్ అప్రూవల్ తీసుకోలేదు. ఫీజులు చెల్లించలేదు. దీంతో అప్పటి పంచాయతీ, ఇప్పటి మున్సిపాలిటీ భారీ ఆదాయాన్ని కోల్పోయింది. కాగా సీఆర్డీఏ అనుమతులు లేకుండా అక్రమంగా టౌన్ షిప్ నిర్మించడంపై స్థానికులైన సామాజిక కార్యకర్తలు నల్లమోతు ప్రసన్న బోస్, మహమ్మద్ మసూద్ ఆలీ జిన్నా 2021 జనవరి 11న ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, హైకోర్టు చీఫ్ జస్టిస్, లోకాయుక్త, జిల్లా ఉన్నతాధికారులు, మున్సిపల్ అధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదులు చేశారు. దీంతో నిర్మాణాలు నిలిపివేయాల్సిందిగా ఏపీ జెన్ కో, ఎన్టీటీపీఎస్ ఉన్నతాధికారులకు సీఆర్డీఏ నోటీసులు జారీ చేసింది. సామాజిక కార్యకర్తల ఫిర్యాదుతో దిక్కుతోచని స్థితిలో ఏపీ జెన్ కో అధికారులు ప్లాన్ కోసం దరఖాస్తు చేశారు. సీఆర్డీఏకు రూ.4 కోట్లు రుసుము చెల్లించారు. మరో రూ.2 కోట్లకు పైగా రుసుము చెల్లించాల్సి ఉంది. మొత్తం రుసుము చెల్లించిన తరువాతే సీఆర్డీఏ ప్లాన్ అప్రూవల్ ఇస్తుంది. అయితే ఏపీ జెన్ కో, ఎన్టీటీపీఎస్ అధికారులు రుసుము చెల్లించకుండా, ప్లాన్ అప్రూవల్ లేకుండా అక్రమంగా, రహస్యంగా టౌన్ షిప్ లోపల కొద్ది రోజుల నుంచి పనులను పూర్తి చేయిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్తలు సీఆర్డీఏ అధికారులకు ఫిర్యాదు చేయగా వారు రంగంలోకి దిగారు. ఏ కాలనీలోని టౌన్ షిప్ లోపల జరుగుతున్న పనులను నిలిపివేయించి కార్మికులను బయటకు పంపించారు. అనుమతి లేకుండా అక్రమంగా పనులు చేయిస్తున్న ఏపీ జెన్ కో, ఎన్టీటీపీఎస్ అధికారులకు నోటీసులు జారీ చేశారు.

## విజయవాడ పాత శివాలయంలో వైభవంగా రుద్రాభిషేకం





**విజయవాడ పశ్చిమ నవంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి దేవస్థానం విజయవాడ వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలో ధర్మరాజుచ్చేస్థాపించిన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా నవంబర్ రెండో తేదీన శనివారం ఉదయంతెల్లవారుజామున శివాలయంలో ఆ పరమేశ్వరుడికి. అభిషేకాలతో రుద్రాభిషేకం మరియు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి శివాలయం దేవస్థానంలో శివదీక్ష మాలదరణ భక్తులు మరియు అయ్యప్ప దీక్ష స్వాములు వందల సంఖ్యలో దీక్షలు తీసుకున్నారు.. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో నటరాజన్ షణ్ముఖ మాట్లాడుతూ ఈ పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నెల రోజులు జరుగుతాయని. అలాగే శ్రీ భ్రమరాంబ అమ్మవారికి నెలరోజుల పాటు ప్రతిరోజు ఒక అలంకరణతో అమ్మవారి దర్శనమిస్తారని తెలిపారు.. రానున్న కార్తీక మాసంమొదటి సోమవారం నాడు ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దర్శనం చేసుకోబోయే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసే విధంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండాదర్శించుకునేందుకు క్యూలైన్లు తోపాటు ప్రసాదాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.. దేవస్థానం చైర్మన్ బొమ్ము మధు మాట్లాడుతూ శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల పాత శివాలయంలో ఈ నెల రోజులు పాటు కార్తీక మాసం సందర్భంగా అమ్మవార్లు స్వామివారి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఉదయం దర్శనం అనంతరం భక్తులకు ప్రసాదాలు. మధ్యాహ్నం అయ్యప్ప స్వామిలు. శివ స్వామునికి భవానీనికి సద్ది భోజనాలు. ఏర్పాటు చేయడమైనది. అన్నారు... గురు స్వామి మురళీధరన్ నంబూద్రి మాట్లాడుతూ ఈ పాత శివాలయం దేవస్థానంలో అనేక సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి ఆలయం దగ్గర దేవస్థానం అధికారులు. మరియు పాలకమండలి వారి సూచనలతో దాతల సహకారంతో అనేక సంవత్సరాలుగా అయ్యప్పలకు మరియు శివ స్వాములకు భవానీలకు భక్తులకు అన్న ప్రసాద్ ఏర్పాటు చేయడం జరుగుతుందని. సుమారు 65 రోజులు పాటు 20 వేల మంది పైగా భక్తులకు సద్ది. భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు... అలాగే ఈ కార్యక్రమంలో దాతలు ఎవరైనా ఉంటే ఆలయం ఈవోని సంప్రదించి ప్రతి ఒక్కరు పాల్గొనాలని.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు... ఈ కార్యక్రమంలో.. పాలకమండలి సభ్యులు వాసు, నాగోతి గురు, మల్లేశ్వరరావు, అప్పారావు,కోటేశ్వరరావు,నాగోతి. శ్రీనివాసరావు... మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## జరుట్ల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..

**వజ్రకరూరు:నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)** వజ్రకరూరు మండల కేంద్రంలోని జరుట్ల రాంపురంలో ఉన్న శ్రీ దుర్గా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక శనివారం సందర్భంగా స్వామి వారి మూల విరాట్ కు విశేష పూజలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకమాసం ప్రారంభమవడంతో స్వామివారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో క్లీనర్ మృతి



**అనుమసముద్రంపేట నవంబర్ 2 (వార్తాప్రభ)** విహారి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు క్లీనర్ గా పనిచేస్తున్న ఆత్మకూరు నియోజకవర్గం ముస్తాపురం గ్రామానికి చెందిన గడ్డం రమేష్ (30) అనే వ్యక్తి హైదరాబాదు నుంచి ఏఎస్ పేటకు వస్తు మార్గ మధ్యలో అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.ఈ మేరకు మృతుడు రమేష్ భార్య అనూష ఫిర్యాదు మేరకు ఏఎస్పేట పోలీసులు కేసు నమోదు చేశారు.అనంతర రమేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదులు పేర్కొన్నారు.భార్య పిల్లలు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరైనారు.

ఇళ్ళలో దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన

## జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన సదస్సు.



**విజయవాడ పశ్చిమనవంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజంలో వివిధ రకాల నేరాలు జరుగుతూ ఉంటాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు ప్రయాణం చేయు సమయంలో ఏమరపాటుగా ఉండటం వలన జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాల మేరకు క్రైమ్ డీసీపీ, కే.తిరుమలేశ్వర రెడ్డి, క్రైమ్ ఏడీసీపీ ఎం. రాజా రావు పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి నగరంలోని ముఖ్య ప్రదేశాలలో, అపార్ట్మెంట్ల లోని ప్రజలకు దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.ఈ నేపథ్యంలో శనివారం రాత్రి కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిదిలోని బృందావన కాలనీ లోని ప్రజలకు నివసిస్తున్న ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి, దొంగతనాలు ఏవిధంగా జరుగుతాయి మరియు నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, పోలీస్ కమీషనర్ ప్రవేశపెట్టిన ఈ-పహారా గురించి, డైయల్ 100, 112, 1930, ఎల్ హెచ్ ఎమ్ ఎస్ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి, సైబర్ క్రైమ్ నేరాలు ఏ విధంగా జరుగుతాయి ఏ విధంగా వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ అబ్దుల్ సలాం మరియు సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అబ్దుల్ సలాం మాట్లాడుతూ, ఊరు వెళ్ళే సమయంలో తప్పనిసరిగా లోకల్ పోలీస్ వారికి సమాచారం అందించాలని, ఎల్ హెచ్ ఎమ్ ఎస్ యాప్ ను ఉపయోగించుకోవాలని, దీని వలన ఎవరైనా దొంగ ఇంటిలోనికి వస్తే వెంటనే అలారం మొగడం తోపాటు సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరి దొంగలను పట్టుకోవచ్చు మరియు దొంగతనం జరగకుండా చూడవచ్చని, మీ దగ్గర ఉన్న విలువైన వస్తువులను లాకర్స్ లలో పెట్టుకోవాలన్నారు. పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా ఈ పహారా యాప్ ద్వారా బీటు పోలీస్ వారికీ త్వరితగతిన సూచనలు అందించడానికి ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది. అదేవిధంగా అపార్ట్మెంట్ల పరిసరాలను పరిశీలించి చుట్టూ లైటింగ్ పెంచుకోవాలని, సెక్యూరిటి పరంగా సి.సి.కెమెరాలను, వాచ్ మెన్ లను ఏర్పాటు చేసుకోవాలని, సదరు వాచ్ మెన్లు అపార్ట్మెంట్ వద్దకు రాత్రి సమయంలోనే కాకుండా పగటి సమయంలో ఎవరు వచ్చిన వారిని ఎవరు ఎందుకు వచ్చారు అని ప్రశ్నించే విధంగా తగు సూచనలు ఇవ్వాలని ఈ విధంగా అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది.

## పలు సమస్యలను గుర్తించిన అధికారులు.

**మందమర్రి నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)** మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 20, 21వ వార్డుల్లో శనివారం మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పర్యటించి సమస్యలను గుర్తించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు వారు వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారులకు సమస్యలను వివరించారు. ముఖ్యంగా సీసీ రోడ్స్, డ్రైనేజ్, సానిటేషన్ మురుగునీరు వాటర్ పైప్ లైన్స్ పై ప్రజలు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఏఈ అచ్యుత్ మాట్లాడుతూ.. వార్డులోని సమస్యలను గుర్తిస్తున్నామని వీటిని త్వరలోనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని. అనంతరం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి జమీల్, సుకూర్, బండి శంకర్, బండారి తిరుపతి, తుంగ పిండి విజయ్, రాయ మల్లు,నజీర్ తదితరులు పాల్గొన్నారు.



## తాతయ్య కాంక్ష




పోవాలి పోవాలి
మనసులో భేదాలు
పుట్టాలి పుట్టాలి
ప్రేమానురాగాలుజి
మారాలి మారాలి
శిల వంటి హృదయాలు
కావాలి కావాలి
సరికొత్త భవనాలు
కోరాలి కోరాలి
జనుల సంక్షేమాలు
కదలాలి కదలాలి
ప్రగతి రథ చక్రాలు
వేయాలి వేయాలి
ముందడుగు వేయాలి
చేరాలి చేరాలి
ఇల విజయ తీరాలు
మానాలి మానాలి
పగ ప్రతీకారాలు
పూయాలి పూయాలి
క్షమ,జాలి సుగుణాలు
వదలాలి వదలాలి
మూఢవిశ్వాసాలుజి
పెరగాలి పెరగాలి
కొండంత భావాలు
కలపాలి కలపాలి
చెదిరిన కుటుంబాలు
చేయాలి చేయాలి
మానవ ప్రయత్నాలు
రావాలి రావాలి
ఆదర్శ పాలకులు
జరగాలి జరగాలి
ప్రజకు సమ న్యాయాలు

**-గద్వాల సోమన్న,**

**9966414580**

## "జాతీయస్థాయి ఫెన్సింగ్ లో సత్తా చాటాలి.-ఎమ్మార్వో శివయ్య



**గన్నవరం :నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)** జాతీయస్థాయి ఫెన్సింగ్ లో సత్తా చాటి రాష్ట్రానికి వన్నే తేవాలని గన్నవరం మండల రెవెన్యూ అధికారి కట్టా వెంకట శివయ్య అన్నారు. గన్నవరం చైతన్య స్పోర్ట్స్ క్లబ్ కు చెందిన ధనాల నాగ ప్రత్యూష, కృష్ణ యూనివర్సిటీ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో శాబర్ విభాగంలో పసిడి పతకం కైవసం చేసుకుంది. ఈనెల 6 నుండి జమ్ములో జరగబోయే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైంది. అలాగే ధనాల నాగ పియూష నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైఖ్య అండర్ 17 ఫెన్సింగ్ పోటీల బాలికల వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించి ఈనెల 17 నుండి జమ్ములో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. బాలికల అండర్ - 14 బాలికల ఫెన్సింగ్ ఇప్పీ వ్యక్తిగత విభాగంలో మరియు జట్టు విభాగంలో మానికొండ సాయి సత్య చిన్మయి కాంస్య పతకాలు సాధించింది. ఈనెల 12 నుండి జమ్ములో జరగబోయే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైంది. అలాగే మానికొండ సాయి ప్రశాంత్ అండర్ 14 బాలుర విభాగం శాబర్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించి జమ్ము జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనాడు. ఈ క్రీడాకారులు పతకాలు సాధించిన సందర్భంగా గన్నవరం ఎమ్మార్వో శివయ్య శనివారం నాడు తమ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో కూడా చక్కటి క్రీడా నైపుణ్యం ప్రదర్శించి రాష్ట్రానికి పేరు తేవాలని క్రీడాకారులను కోరారు . ఈ క్రీడాకారులకు ఉత్తమ శిక్షణను ఇచ్చి ప్రోత్సహించిన శిక్షకులు గన్నవరం వ్యాయామ విద్య సహాయకులు నాగరాజును, తండ్రి చైతన్యను ప్రశంసించారు. కాగా ప్రత్యూష ప్రస్తుతం విజయవాడ ఎస్.ఆర్.ఆర్ అండ్ సి.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తోంది. అలాగే ప్రియూష గన్నవరం సెయింట్ జాన్స్ హై స్కూల్లో పదో తరగతి విద్యను అభ్యసిస్తోంది. సాయి సత్య చిన్మయి గన్నవరం జిల్లా జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తోంది. సాయి ప్రశాంత్ శ్రీ మల్లికార్జున హై స్కూల్ లో ఆరో తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు.



## కన్నుల పండుగగా శ్రీవారి పల్లకి ఉత్సవం

**ఉరవకొండ:నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)** ఉరవకొండ మండలం పెన్నహోబిలం శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో పల్లకి ఉత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి స్వామి వారి అభిషేకాలు, అర్చనలు తదితరులు పూజ కార్యక్రమాలు వేదపండితులు నిర్వహించారు. అనంతరం పల్లకిని ప్రత్యక్షంగా అలంకరించి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి ఆలయ పురవీధుల్లో ఊరిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం సభ్యత్వానికి ఎల్లెడలా ప్రజాదరణ

● 44వ డివిజన్లో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా



**విజయవాడ పశ్చిమ నవంబర్ 2: (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఎల్లెడలా మంచి ప్రజాదరణ కనబడుతోందని తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి కే నాగుల్ మీరా అన్నారు. శనివారం 44 డివిజన్లోని నాలుగు స్తంభాల సెంటర్ వద్ద 44వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని చెప్పారు. తెలుగుదేశం సభ్యత్వం పట్ల ప్రజల్లో మంచి ఆదరణ కనబడుతుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీగా గుర్తింపు పొందిందని, బలహీనవర్గాల నాయకులకు తెలుగుదేశం లోనే తగిన గుర్తింపు ఉందని ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం టిఎన్టియుసి గౌరవ అధ్యక్షులు కాంద్రేకుల రవీంద్ర మాట్లాడుతూ కేవలం 100 రూపాయల తెలుగుదేశం సభ్యత్వంతో ఐదు లక్షల రూపాయల బీమా లభిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంను స్థానిక 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి , 52 డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు, బొడ్డుపల్లి లక్ష్మీ , క్లస్టర్ ఇంచార్జ్ బడుగు గణేష్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సింగ్, మాజీ కార్పొరేటర్ మంటి కోటేశ్వరరావు, 40 డివిజన్ నాయకులు చిన్న సుబ్బయ్య, 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాయిబాబా గుడి నిర్మాణాన్ని అడ్డుకున్న ఎన్టిపిఎస్ అధికారులు

● తమది కానీ స్థలంపై కన్నేసిన ఎన్ టి టి పి ఎస్ ● ముస్లింలకు సంబంధించిన స్థలంలో గుడి నిర్మాణం ● కాసుల కోసం చక్రం తిప్పుతున్న ఎన్ టి డి పి ఎస్ అధికారి ● మున్సిపాలిటీలో మండల ఆర్ ఐ పెత్తనం



**ఇబ్రహీంపట్నం నవంబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి పట్టణం గజరాజు చెరువు పక్కన ఉన్న సర్వే నెంబర్ 433 లో లో సాయిబాబా గుడి నిర్మాణం ప్రారంభించారు. ఆగస్టు నెలలో శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించి రెండు రోజుల క్రితం గుడి నిర్మాణానికి పనులు ప్రారంభించారు. శనివారం నాడు డాక్టర్ ఎన్టిపిఎస్ కు సంబంధించిన సిఆర్పిఎఫ్ సిబ్బంది గుడి నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ఎంపీటీపీఎస్ అధికారుల సమాచారంతో మున్సిపాలిటీలో పరిధిలో ఉన్న స్థలంలో ఇబ్రహీంపట్నం మండల రెవెన్యూ అధికారి తల దూర్చారు. గుడి నిర్మాణం ఆపేయాలని,బ్యానర్లు తొలగించాలని ఎన్ టి టి పి ఎస్ అధికారుల ప్రోత్భలంతో వారికి అనుకూలంగా నానా రభస చేశారు. సమాచారం అందుకున్న గుడి నిర్మాణ కమిటీ సభ్యులు మరియు ముస్లిం పెద్దలు అల్తాఫ్ బాబా బాబా సంఘటన స్థలానికి చేరుకొని రెవిన్యూ అధికారికి వివరణ ఇచ్చారు. వారి మాట వినకుండా రెవెన్యూ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. దీంతో అసలు ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డు స్థలంలో రెవిన్యూ అధికారులకు ఏం పని అని,అసలు ఎన్టిపి అధికారుల పరిధిలో స్థలం ఎలా ఉందో పత్రాలు చూపాలని ప్రశ్నించారు.433 సర్వే నెంబర్లు 11.33 ఎకరాలు వక్ఫ్ బోర్డు స్థలం అని పత్రాలు చూపించారు.గజరాజు చెరువు ఎన్టీవీ అధికారులకు చెందిదా, లేక ఎన్టీపీఎస్ అధికారుల కన్నుపడ్డ ప్రతి భూమి వారిదేనా అని సమాధానం చెప్పాలన్నారు. ఎన్ టి టి పి ఎస్ వాళ్లు సమాధులు, చెరువులు, దర్గాలు, గుళ్ళు మింగేస్తారా అని ఘాటుగా స్పందించారు. ఇక్కడే గతంలో సచివాలయం, ఈఎస్ఐ హాస్పిటల్, కమర్షియల్ కాంప్లెక్స్ కట్టినప్పుడు ఎన్టిపిఎస్ అధికారులు ఏం చేశారని ప్రశ్నించారు. అప్పుడు కూడా తాము అడ్డుకున్నామని, అప్పటి కలెక్టర్ అభివృద్ధి కోసం అని చెప్పడంతో సమ్మతించామన్నారు. ఇప్పుడు కూడా అందరూ కలిసి ఉండాలని ఉద్దేశంతో అన్ని మతాలను గౌరవించాలన్న సహృదయంతో గుడి నిర్మాణానికి మద్దతు తెలిపామని దీనిని అడ్డుకోవడం ఎన్ టి టి పి ఎస్ అధికారుల దుశ్చర్యగా అని మండిపడ్డారు. ఇక్కడ గుడి నిర్మాణానికి గతంలోనే పంచాయతీ తీర్మానం ఉందని,15 సంవత్సరాలుగా సాయిబాబా పూజలు, ప్రతి గురువారం అన్నదానం జరుగుతున్నాయని ఇప్పుడొచ్చి అడ్డుకోవడం తగదని హెచ్చరించారు. ఈ వ్యవహారం అంతా ఎన్ టి టి పి ఎస్ లో ఒక అధికారి కాసుల కోసం చేస్తున్నట్లు తెలిపారు. చందాలతో గుడి నిర్మాణం చేస్తుంటే కాసుల కోసం కక్కుర్తి పడుతున్న అధికారులు తిరును తప్పుపట్టారు. ప్రభుత్వ పెద్దలు, అధికారులు స్పందించి గుడి నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని కోరారు. లేనిపక్షంలో ప్రత్యక్ష నిరసనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వెంకటేశ్వరరావు, సలహాదారులు మాజేటి జవహర్ లాల్, ప్రెసిడెంట్ చట్టు శ్రీనివాసరావు, సెక్రటరీ పామర్తి రాంబాబు, కోశాధికారి రవి ఆర్గనైజర్ బాలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టెన్త్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేత

● బహుమతులు అందజేసిన మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు



**మైలవరం:నవంబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి):** టెన్త్ పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంమంత్రి వర్యులు వసంత నాగేశ్వరరావు స్థానిక టీడీపీ నాయకుల తో కలిసి శనివారం ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు.సరస్వతి ఫౌండేషన్ నిర్వాహకులు కుడుముల తిమ్మారెడ్డి అండ్ సన్స్ ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రతిభ పురస్కార అవార్డ్స్' ప్రధానోత్సవ కార్యక్రమంలో జరిగింది.మైలవరం మండలంలో 2023–24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.15 వేలు,ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థి కి రూ.10 వేలు ను ప్రోత్సాహక నగదు బహుమతిగా అందజేశారు. వీరితో పాటు మరో 11 మంది విద్యార్థు లకు కి రూ.3,000 చొప్పున రూ.33 వేలు నగదు బహుమతిని అందజేశారు. మొత్తం 13 మంది విద్యార్థిని, విద్యార్థు లకు రూ.58 వేలు అందజేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ సందర్భంగా వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారికి ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తున్న సరస్వతి ఫౌండేషన్ నిర్వాహకులు కుడుముల తిమ్మారెడ్డి అండ్ సన్స్ ను వసంత ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్ర మంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ తో రష్మిక దీపావళి.. పిక్స్ తీసిన తమ్ముడు



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న మధ్య ప్రేమాయణం నడుస్తుందని ఎప్పటి నుంచో ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆ మధ్య ముంబైలో ఇద్దరూ వెంటవెంటనే కనిపించారు. ఆ తర్వాత మాల్దీవ్స్ లో ఉన్నట్లు పిక్స్ ను వేర్వేరుగా పోస్ట్ చేశారు. దీంతో వారిద్దరూ డేటింగ్ లో ఉన్నారని అంతా ఫిక్స్ అయిపోయారు. కానీ తమ మధ్య ఏం లేదని పలుమార్లు రష్మిక, విజయ్ క్లారిటీ ఇచ్చినా.. రూమర్స్ మాత్రం వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో విజయ్, రష్మిక డేటింగ్ రూమర్స్ పై చర్చ నడుస్తోంది. అందుకు కారణం దీపావళి సెలబ్రేషన్స్. విజయ్ దేవరకొండ ఇంట్లోనే రష్మిక దివాలీ సెలబ్రేట్ చేసుకున్నారు! ఆ విషయాన్ని ఆమెనే తెలిపారు. కర్ణాటకకు చెందిన రష్మిక.. కొంతకాలంగా హైదరాబాద్ లో ఉంటున్నారు. అనేక ఫెస్టివల్స్ ను ఇక్కడే జరుపుకుంటున్నారు. ఇప్పుడు దీపావళి స్పెషల్ గా ఫోటోస్ షేర్ చేస్తూ.. నెటిజన్లకు, అభిమానులకు ఫెస్టివల్ విషెస్ తెలిపారు. అయితే అక్కడికి కాసేపటి తర్వాత తన పోస్ట్ కి తానే కామెంట్ పెట్టుకున్నారు రష్మిక మందన్న. ఫోటో క్రెడిట్స్ యంగ్ ఆనంద్ దేవరకొండకు ఇచ్చారు. థ్యాంక్యూ ఆనంద అని తెలిపారు. అదే సమయంలో విజయ్, ఆనంద్ కూడా తమ ఇంట్లో పండుగను జరుపుకున్నారు. కాబట్టి రష్మిక కూడా వాళ్లతోనే జరుపుకున్నారని క్లియర్ గా అర్థమవుతుంది. దీంతో నెటిజన్లు.. రష్మిక, విజయ్ ప్రేమలో ఉండటం నిజమేనని చెబుతున్నారు. ఇంట్లో కూడా చెప్పేసినట్టు ఉన్నారని అంటున్నారు. దాంతోపాటు గతంలో ఆనంద్ దేవరకొండ మూవీ ఈవెంట్ లో జరిగిన సంఘటనను గుర్తు చేసుకుంటున్నారు. ఆ కార్యక్రమానికి గెస్ట్ కు వచ్చిన రష్మికకు ఆనంద్.. ఏదో టిపికల్ క్వశ్చన్ అడిగారు. దీంతో ఆమె.. నన్నే స్పాట్ లో పెడతావా.. నేను ఫ్యామిలీ అని అన్నారు. అప్పుడే అంతా ఆనంద్, రష్మిక మధ్య బాండింగ్ చూసి దేవరకొండ ఇంటికి కోడలుగా రష్మిక వెళ్లడం ఖరారైందని అనుకున్నారు. ఇప్పుడు ఆనందే పిక్స్ తీశారని రష్మిక చెప్పడంతో అంతా ఫిక్స్ అయిపోతున్నారు. మరి ఫ్యూచర్ లో ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# తస్మాత్ జాగ్రత్త... తాగి వాహనాలు నడిపితే భారీగా జరిమానాలు.

నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్

నెల రోజుల వ్యవధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 249 మందికి జరిమానా విధించిన న్యాయమూర్తులు.



**విజయవాడ పశ్చిమ నవంబర్ 2 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** ఎస్.వి.రాజ శేఖర బాబు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సాంకేతికతను ఆధారంగా చేసుకుని ట్రాఫిక్ రద్దీ నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో మద్యం మత్తులో మరియు నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వలన అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుతున్నాయని, ఈ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి





పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు నగరంలో ప్రతిరోజూ వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై ట్రాఫిక్ పోలీస్ వారు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపధ్యంలో గతనెల 2వ, తేది నుండి ఈ నేల 2 వ,తేది వరకు నెల రోజుల వ్యవధిలో నగరంలోని అన్ని ముఖ్య ప్రదేశాలలో ప్రతి రోజు రాత్రి సమయాలలో ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ , డ్రైవ్ తనిఖీలను నిర్వహించి 249 మంది మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను అదుపులోనికి తీసుకుని వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. వారిని సంబంధిత న్యాయస్థానం లలో ప్రవేశపెట్టగా సంబంధిత న్యాయస్థాన న్యాయమూర్తులు ఆర్.వి.శర్మ , లెనిన్ బాబు ,249 మందిలో 40 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున మిగిలిన 209 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది. ఎక్కువ ప్రమాదాలు మద్యం సేవించి వాహనం నడపడం వలన జరుగుతున్నాయి. ఒక ప్రమాదం వలన ఎన్నో కుటుంబాలు చిన్నా బిన్నం అవుతున్నాయి. ఒక వ్యక్తి మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదం చేయడం వలన తనతోపాటు ఎదుటి వ్యక్తి మరియు అతని కుటుంబం ఇబ్బందులు పడటం జరుగుతుంది.మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడి జైలుకు వెళితేవిద్యార్థులు వారికి ఉద్యోగ అవకాశాలు మరియు ఫారెన్ పాస్ పోర్ట్ వంటి విషయాలలో ఇబ్బందులు ఎదురుకోవాల్సి వుంటుంది మరియు ఉద్యోగస్తులు వారి ఉద్యోగాల నుండి తొలగించే ప్రమాదం వుంది. కోర్ట్ వారు కుడా మద్యం సేవించి వాహనములు నడపడాన్ని త్రీవ్రంగా పరిగణిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పలుమార్లు పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్ లను కూడా రద్దు చేయడం జరుగుతుంది.ప్రజలు, వాహన చోదకులు భారత ప్రభుత్వం యొక్క నూతన మోటార్ వెహికల్ నియమావళిని అనుసరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు విధిగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలనీ, కారులో ప్రయాణిస్తున్న వారు సీట్ బెల్ట్ ను, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మోటార్ వెహికల్ నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని సి పి తెలియజేసారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర,ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు హెచ్చరించారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

● ఉల్లాస్ పై శిక్షణ...ఎంపీడీవో ప్రసన్నకుమారి




**అనుమసముద్రంపేట నవంబర్ 2 (వార్తాప్రభ)** మండలంలోని 18 సంవత్సరాలు దాటిన నిరక్షరాస్యులను గుర్తించి విద్య నేర్పించి అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని ఏఎస్పేట మండల ఎంపీడీవో ప్రసన్నకుమారి ఎంఈఓ డి సాయిప్రసాద్ లు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన ఏఎస్పేటలోని వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ (సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసన పై అవగాహన) కార్యక్రమం పై మండలంలోని వివో ఏ (గ్రామ ఆర్గనైజేషన్ సహాయకులు) కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసన్న కుమారి ఎంఈఓ డి సాయి ప్రసాద్ లు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో తొలి విడతగా 380 మందిని గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం మూడు సంవత్సరాలు జరుగుతుందని తెలిపారు.ప్రతిరోజు వివోఏలు సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎం సతీష్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి కస్తూరి సీసీలు వివోఏలు పాల్గొన్నారు.

# కడప జిల్లా ను గుంతల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

● ఇంచార్జీ కలెక్టర్ అదితి సింగ్ ● "గుంతల రహిత రోడ్ల" కార్యక్రమంలో రోడ్ల మరమ్మతుల పనులు ప్రారంభం

(సి రాజా రెడ్డి)




**వైయస్సార్ జిల్లా, నవంబర్ 2:** జిల్లా వ్యాప్తంగా గోతులు పడిన రహదారులకు మరమ్మతులు చేపట్టి గుంతల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు.శనివారం స్థానిక వై జంక్షన్ కూడలి వద్ద మిషన్ పాట్‌హోల్ ఫ్రీ ఏపీ కార్యక్రమం (గుంతల రహిత రోడ్ల) లో భాగంగా కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితిసింగ్, అధికారులతో కలిసి కడప నియోజకవర్గంలో ఎన్ హెచ్ 18 కడప రేణిగుంట ను కలిపే రహదారి (సుబ్బిరెడ్డి కాలేజీ) దగ్గర ప్యాచ్ వర్క్ పనుల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ....రాష్ట్ర రహదారుల మరమ్మతులు, పునర్నిర్మాణం కోసం రూ.290.40 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాకు 15.90 కోట్లు నియోజకవర్గాల వారిగా మంజూరు చేయడం జరిగిందన్నారు. కడపలో మూడు పనులకు రూ 14.70 లక్షలు, రాజంపేటలో మూడు పనులకు రూ 47.95 లక్షలు, కమలాపురంలో 15 పనులకు రూ 119.05 లక్షలు, బద్వేలులో 13 పనులకు రూ 60.26 లక్షలు, ప్రొద్దుటూరులో 12 పనులకు రూ 133.05 లక్షలు, ప్రొద్దుటూరులో 9 పనులకు రూ 138.70 లక్షలు, జమ్మలమడుగులో 46 పనులకు రూ 1012.90 లక్షలు, పులివెందులలో తొమ్మిది పనులకు గాను రూ 70.20 లక్షలు, మొత్తం 110 పనులకు గాను 15.96 కోట్ల రూపాయలను రోడ్ల మరమ్మత్తుల కోసం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో రాష్ట్ర రహదారులు పనులు ఆరు కాగా, జిల్లా రహదారులు 86 మొత్తం 92 రహదారులకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.వచ్చే ఏడాది జనవరి 15 నాటికి జిల్లాల్లోని అన్ని రహదారులను గుంతల రహిత రోడ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ప్రాధాన్యత క్రమంలో ఆయా రోడ్లకు సంబంధించిన పనులను పూర్తి చేస్తామన్నారు.రోడ్ల మరమ్మతులు పూర్తైన తర్వాత సంబంధిత అధికారులు వాటిని పరిశీలించాలని అన్నారు. నిరంతరం అధికారులు పర్యవేక్షణ కొనసాగేలా ఉండాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్?ను దృష్టిలో ఉంచుకుని రహదారుల నిర్మాణంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రోడ్ల మరమ్మతుల విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ సి జి.చంద్రశేఖర్, ఈ.ఈ నాగేశ్వర్ రెడ్డి, డిఇలు ఏఈలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సదర్ సమ్మేళనంలో ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,నవంబర్ 2 (వార్తాప్రభ):** దీపావళి పర్వదినంను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ ఎనక్లేవ్ కాలనీ లో జరిగిన సదర్ సమ్మేళనంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,జనార్దన్ రెడ్డి నాగరాజు,అక్బర్ ఖాన్,ఉదయ్, రాహుల్,సందీప్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# "రైతులు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం ప్రైవేటు వ్యక్తులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు "

"ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన" ఎమ్మెల్యే మందుల సామెల్





**అడ్డగూడూర్: నవంబర్ 02( వార్త ప్రభ)** రైతులు ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని ధర్మారం, అడ్డగూడూర్, రేపాక( డి ), చౌళ్ళ రామారం, కోటమర్తి గ్రామాలలో జిల్లా గ్రామీణ సంస్థ – సెర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మందుల సామేలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ.. రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోకుండా ప్రభుత్వ నిర్వహిస్తున్న ఐకెపి సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలి అన్నారు. ఏ గ్రేడ్ రకానికి 2320/–, బి గ్రేడ్ కు 2300/–, సన్న వడ్లకు అదనంగా 500/– రూపాయల బోనస్ పొందాలని సూచించారు. ఐకెపి నిర్వాహకులు , అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రంల వద్దా రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని ఆరబెట్టి , మట్టి, తాలు లేకుండా తీసుకురావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిపిఎం సునీల్, ఏపిఎం వెంకటేశ్వర్లు, సి సి ఎస్ జి ప్రసాద్, సీసీ యాదయ్య ,ఎంపీడీవో శంకరయ్య, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, అడ్డగూడూరు మండల వ్యవసాయ అధికారి పాండురంగ చారి, ఏ ఈ ఓ లు దయాకర్, నవనీత, అక్షర కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, గుండిగ జోసఫ్,వల్లంభట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, గంగరాజు, పాశం సత్యనారాయణ, నిమ్మనగోటి జ్యోజి , ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు,నర్సిరెడ్డి, బాలెంల సాగర్, చుక్క యాదగిరి,కడారి రమేష్, ఐకెపి సెంటర్ నిర్వాహకులు, మహిళా సంఘం లీడర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి లో యాదవుల సదర్ వేడుకలు

● వేడుకలకు హాజరైన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజ్ గిరి: నవంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)** మల్కాజ్ గిరి రి చౌరస్తాలో యాదవులు ఏర్పాటు చేసిన సదరు వేడుకలకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. అలాగే మహంకాళి టెంపుల్ దగ్గర సదరు వేడుకలలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ,సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, మండలి రాధాకృష్ణ యాదవ్, సంపత్ గౌడ్ వినోద్ యాదవ్ వైనాల ప్రవీణ్ ఔ సంతోష్ రాందాస్ బాబు సత్యనారాయణ, కొండ గౌడ్, నరేందర్ గౌడ్, సయ్యద్ మబ్బు, పిట్టల నాగరాజు, రఘు యాదవ్, చెన్నారెడ్డి, సునీల్ యాదవ్, సిరిగిరి రాజు, కన్నా తదితరులు పాల్గొన్నారు



# ప్రజల కోసం ప్రగతి కోసం మనమంతా



**విస్సన్నపేట,నవంబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సుదీర్ఘకాలంగా రహదారులపై విచ్చలవిడిగా తిరుగుతున్న గోవుల వలన ఇబ్బంది పడుతున్న ప్రజలను ప్రమాదాల నుండి నివారించేందుకు వారిని కాపాడేందుకు విసన్నపేట ఎంపీడీవో ఎమ్మార్వో ఎస్ ఐ తదితర అధికారులు గ్రామ సర్పంచ్ ఒక విప్లవత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతగా మండల కేంద్రంలో తిరిగే ఆవులను యజమానులు తమ సొంత స్థలాలలో పెంచుకోవాలని బహిరంగ ప్రదేశాలలో సంచరించేందుకు ప్రయత్నించవద్దని మైకు ద్వారా ప్రచారం చేయడం జరిగింది. మండల ప్రజా పరిషత్ అధికారి చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి ,ఎస్ ఐ రామకృష్ణ, పథకరచనతో రోడ్లపై తిరిగే ఆవులను గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఆదేశాలతో గ్రామపంచాయతీ సిబ్బంది అదుపులోకి తీసుకొని తగు పశుగ్రాస ఆహారం అందిస్తూ గోశాలకు తరలించడం జరిగింది.స్థానిక మండల కేంద్రంలో సంచరిస్తున్న ఆవులు స్థానికులతో పాటు దేవాలయాలకు ,వ్యాపారస్తులకు సంబంధించినవే కాక మొక్కుబడి కోసం కొనుగోలు చేసి ఊరి మీద వదిలేసినవి వీటితోపాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన గోవుల యజమానులవి కూడా ఉన్నట్టు తెలుస్తోంది. యజమానులేని ఆవులు తమకు ఇస్తే పెంచి పోషించుకుంటామని దగ్గుల దాస్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ అదుపులో తీసుకున్న ప్రతి ఆవుకు రిజిస్టర్ నందు నమోదు చేసుకొని నెంబరింగ్ ఇస్తున్నామని యజమానులు లేని గోవుల విషయమై సంయుక్తంగా నిర్ణయం తీసుకుంటామన్నారు .ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ సక్రు నాయక్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన రామిశెట్టి మౌనికాకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**వీరులపాడు,నవంబర్ 2 (వార్తాప్రభ) :** మండలంలోని జుజ్జూరు గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామిశెట్టి మౌనికకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కుని స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సీఎం రిలీఫ్ ఫండ్ కోసం పేదలకు ఇచ్చే ఏర్పాటు చేయటం కోసం తమ కార్యాలయం లో ప్రత్యేకమైన కౌంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించడం జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరు గ్రామం టిడిపి సీనియర్ నాయకులు కాపా రాంబాబు, టిడిపి నందిగామ నియోజకవర్గ అధ్యక్షులు కొమ్మూరి శేషు , జనసేన నాయకులు పసుపులేటి వరుణ్ కుమార్ , గోపిశెట్టి కోటయ్య తదితరులు పాల్గొన్నారు...

# శాంతి భద్రతల సమస్యలు సహించేది లేదు - డిఎస్పి మురళీధర్



**అవనిగడ్డ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** ఫ్లెక్సీలు, సోషల్ మీడియా పోస్టులతో లా అండ్ ఆర్డర్ సమస్యలకు కారకులయ్యే వారిని సహించేది లేదని అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ స్పష్టం చేశారు. శనివారం అవనిగడ్డ పోలీస్ స్టేషనులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫ్లెక్సీల ఏర్పాటుకు పంచాయతీ, విద్యుత్ శాఖల అనుమతి తీసుకోవాలన్నారు. ఇతరుల, సమూహాల, వర్గాల మనోభావాలు దెబ్బతీసేలా ఫ్లెక్సీలు వేయిస్తే వాటిని తయారు చేయించే వారితో పాటు, ముద్రించే వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా వేడుకలకు అనుమతి తీసుకొని ఏర్పాటు చేసుకునే ఫ్లెక్సీలు సందర్భం పూర్తి కాగానే తొలగించాలని స్పష్టం చేశారు. సమస్యలు సృష్టించే ప్రదేశాల్లో ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని ఇప్పటికే సంబంధిత శాఖలకు లేఖలు రాసినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పదేపదే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే వారిపై చట్టపరంగా రౌడీషీట్లు కూడా ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీఐలు యువ కుమార్, ఈశ్వరరావు, ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- సీనియర్ తెలుగుదేశంపార్టీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 2 (వార్తాప్రభ) :** కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎన్.డి.ఏ కూటమి తెలుగుదేశంపార్టీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీనియర్ టి.డి.పి నేత సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఉమ్మడి కృష్ణా-గుంటూరులోని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు సాయంత్రం గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ వి.నాగభూషణం కు గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదుకు ఫారం – 18ను అందచేశారు. అనంతరం హనుమాన్ జంక్షన్ నుంచి ఈరోజు సాయంత్రం ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గతంలో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖమంత్రిగా, తెనాలి శాసనసభ్యులుగా సమర్థవంతంగా బాధ్యతులు నిర్వర్తించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను రాజకీయపార్టీలకు అతీతంగా బలపర్చి రాబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికలో అత్యధిక మెజార్టీ గెలిపించాల్సిన చారిత్రక అవసరం పట్టభద్రుల పై ఉన్నదని అన్నారు. ఈ నెల 6వ తేది గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుకు ఆఖరి తేది అయినందున గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ లు ఫారం–18 ద్వారా నమోదు కావటానికి సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉన్నారని గన్నవరం నియోజకవర్గంలోని 4 మండలాలలో ఉన్న పట్టభద్రులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మాజీ జెడ్.పి.టి.సి వేగిరెడ్డి పాపారావు, బాపులపాడు మండల టి.డి.పి ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, బాపులపాడు గ్రామ టి.డి.పి అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్ రంగన్నగూడెం గ్రామ టి.డి.పి అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాతృమూర్తికి నివాళులు అర్పించిన మూల్పూరి సాయి కళ్యాణి



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 2 (వార్తాప్రభ) :** మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాతృమూర్తి ఆలపాటి వనజాక్షి మృతిపట్ల విచారం వ్యక్తం చేసిన తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో శనివారంనాడు ఏలూరు జిల్లా, పెదవేగి మండలం, లక్ష్మీపురం గ్రామంలోని వారి నివాసంలో వనజాక్షి భౌతికకాయానికి సాయి కళ్యాణి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులకు సాయి కళ్యాణి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# యాదవులకు అభివృద్ధి చేసే విధంగా నిధులు మంజూరు చేయాలి

- రాయదుర్గం యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం





**హైదరాబాద్,నవంబర్ 2 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి రాయదుర్గం యాదవ్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు అప్పల కృష్ణ యాదవ్ సదర్ సమ్మేళన కార్యక్రమానికి పాల్గొని కాంగ్రెస్ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి యాదవుల కందవలసిన అన్ని పలాలందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే భేరి రామ్ చందర్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాయదుర్గం దర్గా యాదవ సంఘం సభ్యులు గోకుల్ యువసేన సభ్యులు యువజన విభాగం అధ్యక్షులు నాగపురి అశోక్ యాదవ్, అల్లాడి యాదయ్య యాదవ్, నాగపురి శ్యామ్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ మైపాల్ యాదవ్, గంగాల గణేష్ యాదవ్, జనార్దన్ యాదవ్, అప్పల రమేష్ యాదవ్, దవనబోయిన కబీర్దాస్ యాదవ్, శూలం నిఖిల్ యాదవ్ చెన్నబోయిన అమర్నాథ్ యాదవ్, అల్లాడి అఖిలేష్ యాదవ్, అల్లాడి అభిషేక్ యాదవ్, మరియు యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ కులమే బలము అని అన్నారు ఐక్యమత్యంతో అభివృద్ధి సాధించాలి అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులకు పాడి పరిశ్రమకు నాబార్డ్ ద్వారా నిధులు మంజూరు చేసి డైరీ పరిశ్రమని యాదవులకు అభివృద్ధి చేసే విధంగా నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ము ఖ్యంగా పెరుగుతున్న జనాభా దృష్టిలో పెట్టుకొని రైతు పరిశ్రమ వారి పరిశ్రమ ప్రభుత్వాలు అన్ని విధాల శిక్షణ తరగతులు ఇస్తూ అభివృద్ధి పరిచే విధంగా ఆవులు పశువులు బర్రెలు గొర్రెలు సబ్సిడీ ద్వారా రైతుల కు పశుగ్రాసం, దాన సబ్సిడీ ద్వారా అందించాలి. రైతులను పాడి రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి. ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. శేరిలింగంపల్లి సెంట్రల్ యూనివర్సిటీ బిసి మహిళా మోర్చా అధ్యక్షురాలు వసుమతి యాదవ్, బీసీ సంఘం యువజన నాయకులు శివ కుమార్ యాదవ్, సంగారెడ్డి జిల్లా విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షులు గోకుల్ శివకుమార్ యాదవ్, బీసీ నాయకులు పాములేటి యాదవ్, భేరి చంద్రశేఖర్ యాదవ్, నవీన్ యాదవ్, వంశి యాదవ్, మిద్దెల తేజా యాదవ్, కుమ్మెర శివకుమార్ యాదవ్, మరియు పరిసర ప్రాంతాల యాదవ సంఘం పెద్దలు యువజన నాయకులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున సదర్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రముఖ చిత్ర కారుడు,జర్నలిస్ట్ జింకా రామారావు మృతి..



**గుంటూరు,నవంబర్ 2 (వార్తాప్రభ) :** ప్రముఖ చిత్రకారుడు, మాజీ విలేఖరి శ్రీ జింకా రామారావు (76) శుక్రవారం సాయంత్రం పరమపదించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సత్తెనపల్లిలో ఆయన స్వగృహంలో మరణించారు. జింకా రామారావు గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో ఒక పద్మశాలి కుటుంబంలో 1946 నవంబర్ 26 వ తేదీన జన్మించారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సత్తెనపల్లిలో రమణా స్టూడియో పేరుతో ఒక స్టూడియోను నడుపుకుంటూ ఫోటోగ్రాఫర్ గా మరియు పెయింటింగ్స్ వేస్తూ ఒక చిత్రకారునిగా స్థిరపడ్డారు. మూడు దశాబ్దాలు పత్రికా విలేఖరి గా పని చేశారు. ఆయన వేసిన రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి పుస్తకంలోని పద్యాలకు అనుగుణంగా ఆయన వేసిన చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించింది. మూడు దశాబ్దాలు పత్రికా విలేఖరి గా పని చేసిన ఆయన అందరి మన్ననలు పొందారు. తన చిత్రకళకు ఎన్నో అవార్డులు పొందారు. ఆయన మృతి పట్ల సత్తెనపల్లి పట్టణంలోని పలువురు ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతిపట్ల పద్మశ్రీ డా. కన్నెగంటి బ్రహ్మానందం, సత్తెనపల్లి న్యూస్ పత్రిక ఎడిటర్ మారూరి పుల్లారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ నందా సాంబశివరావు, గంగారపు వెంకట్రావు, బిట్రా వేదాద్రి, టి పి కల్యాణరావు, ఉల్లం శేషగిరిరావు, మారూరి లింగారెడ్డి, జి. రంగారావు, డాక్టర్ పరశురామయ్య, డాక్టర్ జి. విజయసారథి, డాక్టర్ కిరణ్ కుమార్, సి హెచ్ పెంచలరెడ్డి, పి వి మురళి కిషోర్, జి. వేణుగోపాల్, జి. అమర్ నాథ్ తదితరులు తమ సంతాపం వ్యక్తం చేశారు. నిమ్మరాజు సంతాపం సీనియర్ జర్నలిస్టు జింకా రామారావు శుక్రవారం అకాలమరణం పట్ల సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సత్తెనపల్లిలో సినీ నటులు బ్రహ్మానందం అతిథిగా జరిగిన జర్నలిస్టుల సాంస్కృతిక కార్యక్రమం..... అలాగే ఇంకా పలు కార్యక్రమాల నిర్వహణ లో జింకా అందించిన సహకారం మరువలేనిదన్నారు.

# ఉపాధ్యాయులతో బోధ నేతర పనులు విద్యాహక్కు చట్టం కు విరుద్ధం

- బోధనేతర పనులతో ఉపాధ్యాయులపై తీవ్రవత్తిడి . ● ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బోధనపై తీవ్ర ప్రభావం. ● ఉపాధ్యాయులను విద్యార్థులకు పాఠాలు బోధించకుండా బోధనేతర పనులతో ఖాళీ లేకుండా కుట్ర. ● ప్రభుత్వాలు మారిన అధికారులు తీరు ఏమాత్రం మారలేదు. ● ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తగ్గుదలకు ప్రధాన కారణం ఇదే. ● తక్షణం బోధనేతర పనులను ఉపాధ్యాయులతో చేయించడం నిలిపివేయండి. ● ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** ఒక్క బోధనేతర సిబ్బంది కూడా లేకుండా, కంప్యూటర్ లు లేకుండా ఏకోపాధ్యాయులు, తక్కువ ఉపాధ్యాయులతో ఉండే పాఠశాలలోనూ మరియు ఉన్నత పాఠశాలలో రెండు పీరియడ్లు కూడా ఖాళీ లేని పరిస్థితుల్లో ఆపార్ కార్డు లు కొరకు మరియు ఇతర పనులపై ఉపాధ్యాయులపై వెంటనే చేయాలని ఒత్తిడి తేవడం భావ్యం కాదని ఉపాధ్యాయులపై ఒత్తిడి ని వెంటనే నిలిపివేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాసరావులు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కొన్ని జిల్లాల్లో టార్గెట్లు పెట్టి మరి బోధనను ఆపి విద్యార్థులను ఖాళీగా కూర్చోబెట్టి ఉపాధ్యాయులతో అపార్ ఐడి క్రియేట్ చేయడం కోసం ఒత్తిడి తీసుకొస్తున్నారని రెండు మూడు రోజుల్లో పరీక్షలు పెట్టుకుని ఉపాధ్యాయుల బోధనను పక్కకు పెట్టి బోధనతర పనులతో ఒత్తిడి చేయడం పరీక్షలు పై తీవ్ర ప్రభావం ఉంటుందని విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల విద్యపై అపనమ్మకం కలిగేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కంటే ఇంకా ఎక్కువగా ప్రతిరోజు యాప్ లలో మరియు బోధ నేతర పనులతో అధికారులు ఇబ్బంది పెట్టడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను స్వేచ్ఛగా పాఠాలు బోధించేలా చూడాల్సిన అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించకుండా ఎలా ఉండాలో వేరువేరు టాస్కు రూపంలో ఇస్తున్నారని ఇది తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు సాంకేతిక నిపుణులతో ముందు అధికారులు పరీక్షించి తగిన సమయం ఇవ్వాల్సింది పోయి అధికారుల మన్నన కోసం ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం భావ్యం కాదన్నారు. వెంటనే బోధ నేతర పనులను నిలుపుదల చేసి కేవలం బోధన విషయాలపై ఉపాధ్యాయులు నిమగ్నం అయ్యేలా కృషి చేయాలని పేర్కొన్నారు.

# గుంతలు లేని రహదారులే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

- చల్లపల్లి - కొడాలి రోడ్డు మరమత్తు పనులు ప్రారంభించిన ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్.



**ఘంటసాల/అవనిగడ్డ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** జనవరి 15 నాటికి రాష్ట్రంలోని అన్ని రోడ్లను గుంతల రహితంగా మార్చాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రూ.860 కోట్లతో పనులు చేపట్టినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఘంటసాల మండలం కొడాలిలో గుంతల రహిత రోడ్ల ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.30లక్షలతో కొడాలి – చల్లపల్లి ప్రధాన రహదారి మరమ్మత్తుల పనులు పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏడు ప్రధాన రహదారుల మరమ్మత్తులకు రూ.కోటీ 80 లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర ఆర్.అండ్.బీ శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. మరో పన్నెండు రోడ్ల మరమ్మత్తులకు రూ.మూడు కోట్ల 75 లక్షలు మంజూరు కానున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల మరమ్మతులకు అధునాతన విధానాలు అవలంబించేందుకు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, తిరుపతి ఐఐటీతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. రోడ్ల మరమ్మతులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కోన రాజశేఖర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ, తెలుగు యువత రాష్ట్ర నాయకులు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఆర్.అండ్.బీ శాఖ డీఈఈ రమేష్, సర్పంచ్ చలపాటి రాణి, ఉప సర్పంచ్ తుమ్మల శంకరరావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పరిశె చలపతి, నాయకులు తుమ్మల నందేశ్వరరావు, గుత్తికొండ వరప్రసాద్, ఆవుల వెంకట ధర్మ నరసయ్య, యార్లగడ్డ వీరభద్రరావు, పంచాయతీ ఈఓ నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి - డి.దేవానంద రెడ్డి




**జి.కొండూరు,నవంబర్ 2 (వార్తాప్రభ) :** విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి విజయం సాధించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి.దేవానంద రెడ్డి అన్నారు. మండలంలోని చెవుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డెమోక్రటిక్ పి ఆర్ టి యు సేవాదళ్ విభాగంలో భాగంగా పదో తరగతిలో అత్యధిక ఫలితాలు సాధించిన ఉపాధ్యాయ సిబ్బందికి విజయభేరి కార్యక్రమంలో ఘన సత్కారం లభించింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన దేవానంద రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. విద్యార్థులు కూడా ప్రణాళికాబద్ధంగా చదివి ఆలోచనత్మకంగా అర్థం చేసుకో వాలని అప్పుడే చక్కగా రాణించగలు గుతారని చక్కటి కథల రూపంలో విద్యార్థులకు ఉద్బోధించారు. డెమోక్రటిక్ పి ఆర్ టి యు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీను మాట్లాడుతూ సేవాదళ్ రూపంలో కష్టించి పనిచేసిన ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు ఇవ్వటం డెమోక్రటిక్ పిఆర్టియు అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులను, ఉపాధ్యాయులని గుర్తించి సత్కరించట మే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో పలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవటం మా సంఘము యొక్క ముఖ్య ఉద్దేశమ న్నారు. అనంతరం ఇటీవల ఆంధ్ర రత్న స్వీకరించిన జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ పెదగమళ్ళ నాగరాజును దేవానందరెడ్డి డి.శ్రీను డెమోక్రటిక్ పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో సంఘ నాయకులు సత్కరించారు. అలాగే జి.కొండూరు ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ చేసిన తెలుగు పండితురాలు లిల్లెమ్మా ను డెమో క్రటిక్ పిఆర్టియు యూనిట్ తరపున దేవానంద్ రెడ్డి చేతుల మీదగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయిని వెంకటేశ్వరి,రాజ్ కుమార్, మాధవరావు డెమోక్రటిక్ పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి పెదగమళ్ళ నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అక్బర్ పాషా, జి. కొండూరు మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆర్.డేవిడ్ రాజు డి. పూర్ణచంద్రరావు, సేవాదళ్ శ్రీను, కిరణ్ విజయ్ కుమార్,నాగరాజు,సురేష్ తదితర నాయకులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పెడన కాంగ్రెస్ సమన్వయకర్తగా శౌంరి నాగరాజు



**పెడన,నవంబర్ 2 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా శౌంరి నాగరాజు నియమితులయ్యారు. ఈయన గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసారు. ఏపీ ఓబిసి సెల్ అధ్యక్షుడిగా నియమితులైన నాగరాజు నియోజకవర్గ సమన్వ యకర్తగా కూడా పని చేయనున్నారు. తనకు ఈ రెండు పదవులు కట్టబెట్టిన పీసీసీ అధ్యక్షులు షర్మిలా రెడ్డికి నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు

# బాల్ బ్యాట్మెంటన్ లో రాష్ట్ర స్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక



**జి.కొండూరు,నవంబర్ 2 (వార్తాప్రభ) :** గూడూరు జిల్లా పరిషత్ లో జరిగిన బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో కృష్ణాజిల్లా సెలక్షన్స్ లో రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక అయ్యారని పాఠశా ల ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీలత శనివారం తెలిపారు. అండర్ 14 స్కూల్ గేమ్స్ బాల్ బ్యాట్మెంటన్ విభాగంలో బి. రాజేష్, షేక్.ఖాదర్ (8వ తరగతి) లు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారన్నారు. అండర్ 17 విభాగంలో బి.భాను రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని వెల్లడించారు. వీరు అన్నమయ్య జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెం టన్ క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు పిడి ఆర్.సీజర్ రెడ్డి, పిఈటి కె.మాధవ రావు పాఠశాల సిబ్బంది అభినందించారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.

# ట్రిపుల్ ఐటీ నూజివీడు మెటలర్జీ ఇంజనీరింగ్ విద్యార్థులు 'కాస్ టెక్' కంపెనీ ఉద్యోగానికి ఎంపిక



**నూజివీడు,నవంబర్ 2 (వార్తాప్రభ) :** నూజివీడు ట్రిపుల్ ఐటీ కాలేజిలోని మెటలర్జీ ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థులు హైదరాబాద్ కు చెందిన కాస్ టెక్' కంపెనీలో ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. మొదటి ఆరు నెలలు ఇంటర్న్షిప్ ద్వారా తర్ఫీదు పొందుతారు, ఇంటెన్షిప్ సమయములో ప్రతినెల 15 వేల రూపాయలు స్టైఫండ్ పొందనున్నారు, ఆ తదుపరి ఉద్యోగంలో నియమించబడతారు. ఎంపికైన విద్యార్థులందరినీ డైరెక్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ అభినందించారు. నేటి విద్యార్థులందరూ, సాఫ్ట్ వేర్ ఉద్యోగాల వైపే పరిమితమవడం కాకుండా, కోర్ ఇంజనీరింగ్ బ్రాంచిలలో కూడా మెరుగైన అవకాశాలున్నాయని తెలుసుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మెటలర్జీ విభాగ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి, ఉద్యోగాలను అందిపుచ్చుకుంటున్నారని డైరెక్టర్ తెలియజేసారు. దేశానికి మెటలర్జీ విభాగంలో ఉదోగార్థుల కొరత ఉందనీ, ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయనీ, విభాగాధిపతి డా. బి. వెంకటేశ్వర్లు తెలియజేసారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా నూజివీడు మెటలర్జీ విభాగ విద్యార్థులు రాణించి, అవకాశాలను అందిపుచ్చుకుని స్థిరపడ్డారని తెలియజేసారు. మెటలర్జీ విభాగం ప్రొఫెసర్లు వీరశ్రీను, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో ఘనంగా ఎర్రన్నాయుడు వర్ధంతి వేడుకలు..



**గుడివాడ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడు 12 వర్ధంతి కార్యక్రమాలను శనివారం ఉదయం నిర్వహించారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ఎర్రన్నాయుడు విగ్రహానికి వెలమ సంక్షేమ సంఘ పెద్దలు పూల మాలలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకుడు డాక్టర్ గోర్జి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే నుండి ఎంపీగా, కేంద్రమంత్రిగా చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన తెలుగు కిరణం కింజరపు ఎర్రన్నాయుడని కొనియాడారు. శాసనసభ నుండి లోక్ సభ వరకు ప్రజా సేవే పరమావధిగా ప్రజా సంక్షేమమే ఊపిరిగా జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన తెలుగు నాయకుడు.. ఎర్రన్నాయుడు ఆదర్శప్రాయుడని సంఘ పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొడ్డు శివశ్రీ, సీనియర్ టిడిపి నాయకుడు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గుడివాడ వెలమ సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఘంటా ఆనంద్, కార్యదర్శి గులిపల్లి ప్రభాకర్, సంఘ పెద్దలు బొడ్డు నారాయణరావు, మూడెడ్ల రామారావు, హరి, గేదెల రమేష్, మూడెడ్ల శ్రీధర్, బ్రహ్మాజీ, బాబు, మూకల సత్యనారాయణ, రామిధేని వేణు, మూడేడ్ల శ్రీధర్, సబ్బాని రంగారావు, గొర్రెల నరేంద్ర, కునుకు మోహన్, వర్రె రామానాయుడు, కే. సూర్యనారాయణ, పూడి సుధాకర్, మరడాని వెంకటేశ్వరరావు, తెర్లి రాజేష్, గొర్రె రంగారావు, గుళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర కార్తీక మాసోత్సవాలు ప్రారంభం..

● **స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించిన వేద పండితులు..**





**గుడివాడ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** పవిత్రమైన కార్తీక మాసం ప్రారంభం కావడంతో గుడివాడ పట్టణంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండే స్వామివారికి వేద పండితులు విశేష అభిషేకాలు నిర్వహించారు. వేలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గుడివాడ లోని విశిష్టత కలిగిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవాలయాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసంలో స్వామివారి దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని దేవాలయాల ఈ.వో. కందుల గోపాలరావు తెలియజేశారు.

# దీపం పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా : కూటమి పార్టీల నేతలు

● **గుడివాడలో దీపం-2 పథక లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందచేసిన నాయకులు..**



**గుడివాడ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** దీపం-2 పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని విజయ గ్యాస్ ఏజెన్సీలో కూటమి పార్టీల నేతలతో కలిసి.. మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, కృష్ణా జిల్లా బిజెపి అధ్యక్షుడు గుత్తికొండ శ్రీ రాజబాబు దీపం-2 పథక లబ్ధిదారులకు.. ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా.. సీఎం చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. అబద్దాలపై పాలన చేసిన వైకాపా.. ఇప్పటికీ బుద్ధి మార్చుకోక ఆకాశంపైకి ఉమ్మి వేసినట్లు సామాజిక మాధ్యమాల్లో.. కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తుందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంపై వైకాపా సైకోలు చేసే ప్రచారాన్ని ప్రజలెవరు విశ్వసించరని.. బుద్ధి మార్చుకోకపోతే గుణ పాఠం తప్పదని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి.రామకోటేశ్వరరావు, జిల్లా బిజెపి నాయకులు సూరే గాంధీ, టిడిపి నాయకులు వసంతవాడ దుర్గారావు, చేకూరు జగన్మోహనరావు, వీర్ల వెంకటేశ్వరరావు, అల్లాడ శ్రీనివాసరావు, పొట్లూరి కృష్ణారావు, పోలాసి ఉమా, గోకవరపు సునీల్, మహమ్మద్ రఫీ, గద్దం ప్రకాష్ దాస్, కోలవెన్ను కృష్ణ, కూటమి పార్టీల నాయకులు, పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దానాలలో కెల్లా అన్నదానం అత్యంత గొప్పది - ఈ.వో. కె.వి. గోపాలరావు



**గుడివాడ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక జగన్నాధపురం (పాటిమీద) లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రతి శనివారం తలనీలాలు సమర్పించే భక్తులకు మరియు దూరప్రాంత భక్తులకు భక్తుల సహాయ సహకారంతో అత్యంత వైభవముగా నిర్వహించే అన్నదాన కార్యక్రమమునకు గుడివాడ పట్టణ వాస్తవ్యులు కీర్తిశేషులు కుంచిపర్తి నాగ శతపతి రావు జ్ఞాపకార్థం.. వారి కుమారుడు కుంచిపర్తి సత్యనారాయణ, కుమార్తె జూపూడి వెంకటసుబ్బమ్మ లు 50వేల ఒక్క రూపాయి నగదు సొమ్మును ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావు కి అందజేసి ఉన్నారు. ఈ సందర్భంగా విరాళాదాతలకు శ్రీ స్వామివారి దేవస్థానం ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామివారి శేష వస్త్రము, స్వామివారి ప్రతిమ మరియు ప్రసాదములు అందజేసారు. ఈ సందర్భంగా ఈ.వో గోపాల్ రావు మాట్లాడుతూ దానాలలో కెల్లా అన్నదానం అత్యంత గొప్పదని విరాళాదాతలను ప్రత్యేకంగా అభినందించారు.

**12 నుండి వార్షిక పవిత్రోత్సవ మహోత్సవములు.. :** జగన్నాధపురం (పాటిమీద) లో వేంచేసి యున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వార్షిక పవిత్రోత్సవ మహోత్సవములు ఈనెల 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడునని ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేశారు. పవిత్రోత్సవమునకు కర్తలుగా వెయ్యినూటపదహార్లు చెల్లించిన వారికి పవిత్రోత్సవ నాలుగు రోజులు వారి గోత్రం నామాలతో ప్రతినిత్యం పూజా కార్యక్రమంలు నిర్వహించి శ్రీ స్వామివారి పవిత్ర మాల మరియు ప్రసాదం అందజేస్తామనీ తెలిపారు.

# శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ ఆదాయం.. రు.3,38,890/-లు

**గుడివాడ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక బంటుమిల్లి రోడ్డు లో వెంచేసి యున్న శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో నెలకొల్పబడి యున్న హుండీలను శనివారం లెక్కించినట్లు ఈ.వో. గోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమం తనిఖీ అధికారి, దేవాదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో హుండీలను తెరచి లెక్కించిగా అక్షరాల 3,38,890/- రూపాయలు ఆదాయంగా వచ్చినదని పేర్కొన్నారు. సదరు మొత్తము 7 నెలల 14 రోజులకు వచ్చినదని గోపాలరావు సదరు ప్రకటనలో తెలియజేసియున్నారు. సదరు లెక్కింపు కార్యక్రమంలో.. శ్రీ విజయ దుర్గా కోలాట సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారన్నారు.

# మంచి ప్రభుత్వమని పేరు తెచ్చుకునేలా.. కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది : మాజీ ఎమ్మెల్యే రావి

● **రూ. 3.88 కోట్ల నిధులతో గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా.. రహదారులకు అత్యవసర మరమ్మత్తుల పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రావి..**



**గుడివాడ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని ప్రజలకు మంచి చేస్తూ.. మంచి ప్రభుత్వమని పేరు తెచ్చుకునేలా.. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ.. గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని పలు రహదారులకు.. అత్యవసర మరమ్మత్తులు మరియు గుంతలు పూడ్చేందుకు రూ.3.88 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు కూటమి నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు.. నందివాడ మండలంలోని పేద లింగాల -చిన లింగాల రహదారి అత్యవసర మరమ్మత్తు పనులను శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి మీడియాతో మాట్లాడుతూ.. గ్రామీణ వ్యవస్థలను బలోపేతం చేయాలనే తలంపుతో రాష్ట్రంలోని పంచాయతీలకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా కూటమి ప్రభుత్వం.. పంచాయతీలకు నేరుగా నిధులు మంజూరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలో.. గుడివాడ నియోజకవర్గం లోని గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి రూ.23 కోట్లు.. గుడివాడ పట్టణం లోని రోడ్ల అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు రావి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, కగ్గా రామారావు, తాతినేని మురళి, భద్రరావు, దిలీప్, నాని, గండికోట నరసింహారావు, కమతం రాజు, చాట్రగడ్డ రవి, మద్దాలి ఇస్సాక్, ప్రదీప్, దాసం చిన్న రాంబాబు, కొలకలేటి సతీష్, ఆత్కూరు వెంకటరమణ, పెద్దిబోయిన సాంబశివరావు, నంబూరు రాకేష్, రామకుర్తి సాల్మన్ రాజ్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు.. పలువురు కూటమినేతలు పాల్గొన్నారు.

# అన్ని దేవస్థానాల్లో నాయీ బ్రాహ్మణులకు కమిటీ సభ్యులు నియమించడం హర్షణీయం..

● **శ్రీ సాయి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వికృతి**



**గుడివాడ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** సీ.ఎం.గా చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత నాయీ బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి దేవాలయల్లో కమిటీ సభ్యులుగా నియమించాలని జీవో ఇచ్చి, వెంటనే అది అమలు పర్చినందుకు శ్రీ సాయి నాయీ బ్రాహ్మణ సేవ సంఘం గుడివాడ నియోజకవర్గ అధ్యక్షుడు వికృతి పోతురాజు శనివారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇటీవల తిరుపతి దేవస్థానంలో నియమించిన కమిటీలో నాయీ బ్రాహ్మణుడు శాంతరామ్‌కు చోటు కల్పించడం జరిగిందన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో నాయీ బ్రాహ్మణులకు కమిటీలో నియమించడం గొప్ప విషయమన్నారు. టిడిపిని అధికారంలోకి తెచ్చెందుకు నాయీ బ్రాహ్యణులు చేసిన కృషిని మర్చిపోకుండ.. ప్రతి దేవాలయంలో కమిటి సభ్యులు నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎప్పటికి రుణపడి ఉంటామన్నారు. ఈ ప్రకటలో కమిటీ కార్యదర్శి దుర్గరావు, కోశాధికారి కె.సుబ్రహ్మణం తదితరులు ఉన్నారు.

# ఎల్ సి ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో మెగా పశు వైద్యశిబిరం..



**గుడివాడ,నవంబర్ 2 (వార్తాప్రభ) :** శనివారం లైన్స్ క్లబ్ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో ఉప్పదృష్ట ఫౌండేషన్ సహకారంతో గుడివాడ రూరల్ బొమ్మలూరు గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువులకు గర్భకోశ వ్యాధులు, నివారణ నత్తల నివారణ మరియు చూడు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసి మినరల్ మిక్చర్ ప్యాకెట్లు అందజేయడం జరిగింది. అలాగే పశువుల అందాల పోటీలు నిర్వహించారు. అనంతరం రైతులకు బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి పశుగణాభివృద్ధి శాఖ జిల్లా అధికారి కె. చిన్న నరసింహులు, డి.డి సి. శ్రీనివాస్. డి.డి. కె.శ్రీనివాస్, ఏ.డి. లక్ష్మీనారాయణ. ప్రగతి అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు. ఆర్.సీ. ఉప్పదృష్ట రాంబాబు. ఎంపిడిఓ. విష్ణు ప్రసాద్. రూరల్ పార్టీ అధ్యక్షులు వాసే మురళీ, గుత్తా శివరామకృష్ణ. సొంటి నాగేశ్వరావు, జిల్లా నాయకులు రామదేని వేణుబాబు, ప్రగతి సెక్రటరీ అన్నే నవీన్, జిల్లా అడిషనల్ సెక్రటరీ సనక సుబ్బారావు, మహంకాళి వీర శేఖర్, పామర్తి కేశవ. వైద్యులు జే. చింతయ్య, డా॥ రామకృష్ణ. డా॥ రామకృష్ణ. వి. హనుమంతరావు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫంటాస్టిక్-2కె 24








**మైలవరం,నవంబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఫంటాస్టిక్-2కె 24 కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్ల రవి అధ్యక్షత వహించి ప్రశంగించారు. కళాశాలలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే మొట్టమొదటిసారి అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సరళ కుమారి మాట్లాడు తూ విద్యార్థులందరూ సంతోషంగా కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు కైవసం చేసుకో వాలని ఆకాంక్షించారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల సి ఎస్ సి డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ సిహెచ్. నారాయణ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కంప్యూటర్ డిపార్ట్మెంట్, ఐటి డిపార్ట్మెంట్ వారు న్యాయ నిర్ణేత లుగా వ్యవహరించారు. ఫంటాస్టిక్-2కె 24 కార్యక్రమంలో టెక్ చేరార్ట్స్ టిక్ ట్రెజర్ హంట్ పిక్చర్ పర్ఫెక్ట్ మెమరీ టెస్ట్ పోస్టర్ ప్రజెంటేషన్ సిఎస్ ట్రానియా, పెయింటింగ్ డిబేట్స్ స్లిప్ పర్సనాలిటీ మొదలైనవి నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులతో పాటు ఓవరాల్ ఛాంపియన్షిప్ నగదు రూపంలో అందజేశారు. విజయవాడ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థుల ను ఓవరాల్ ఛాంపియన్షిప్ వరించింది. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్, అధ్యాప కులు, కళాశాల కార్యాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లవరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా : రాష్ట్ర మంత్రి కొలుసు.పార్ధ సారధి



**ఏలూరు,నవంబర్ 2 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా భీమడోలు మండలం మల్లవరం గ్రామ అభివృద్ధి కి అవసరం అయితే 30లక్షలు రూపాయలు వ్యయం చేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్ధసారధి అన్నారు. భీమడోలు మండలం మల్లవరం గ్రామంలో యాదవ నేత స్వర్గీయ బోయిన.చిన సత్యనారాయణ గవిగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన విగ్రహన్నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని రావాలని,జిల్లా అధికారులుతో మాట్లాడి వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉంగుటూరు శాసనసభ్యులు పి.ధర్మరాజు గారు ఈ గ్రామం అభివృద్ధికి 10లక్షలు రూపాయిలు కేటాయిస్తానని అన్నారని,జిల్లా అధికారులు తో మాట్లాడి మిగతా నిధులను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ గ్రామ అభివృద్ధికి స్వర్గీయ బోయిన.చిన సత్యనారాయణ చాలా కృషి చేశారని,ఆయన విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేయటం మంచి పరిణామం అని, ఈ కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందని మంత్రి పార్ధ సారధి అన్నారు. ఉంగుటూరు శాసన సభ్యుడు పి.ధర్మ రాజు మాట్లాడుతూ మల్లవరం గ్రామ అభివృద్ధికి సహకరించాలని మంత్రికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు బీద.మస్తాన్ రావు,మాజీ శాసనసభ్యుడు గంటా.మురళి,ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ గన్ని.వీరాంజినేయులు,ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రొండి.కృష్ణ యాదవ్,యాదవ సంఘం నాయుకులు గోపలకృష్ణ, నేరుసు.రాంబాబు, నెరుసు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రోటోకాల్ ఉల్లంఘనపై తహశీల్దారుకు కాళ్ళ ధనరాజు వినతి పత్రం



**కాకినాడ రూరల్, నవంబర్ 2 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం జరిగిన దీపం పథకం-2 అమలు కార్యక్రమంలో జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని, తరుచూ భారతీయ జనతా పార్టీ నాయకులను అవమాన పరుస్తున్నారని కాకినాడ జిల్లా, బి.జె.పి. పార్టీ కార్యదర్శి కాళ్ళ ధనరాజు ఆరోపించారు. కాకినాడ రూరల్ మండలంలో తహశీల్దారు ఆధ్వర్యంలో అమలు జరిపిన దీపం పథకం-2 కార్యక్రమంలో ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రిగా భారతీయ జనతాపార్టీ నాయకులు నరేంద్ర మోదీ ఉన్నారని,కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ భాజపా నాయకులను సభా వేదికపైకి పిలవకుండా అవమాన పరచడం జరుగుతుందని ఎటువంటి ప్రజా పదవులు లేని నాయకులను సభా వేదికపై కూర్చోబెట్టడం చట్ట వ్యతిరేకమని,దీనిపై సరియైన సమాధానం తెలుపాలని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశావని ఈ విషయంలో పార్టీ రాష్ట్ర జాతీయ నాయకులకు ఫిర్యాదు చేయనున్నట్లు కాళ్ళ తెలిపారు.

# జాతి సమైక్యతకే వన సమారాధనలు

● **గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి సుభాష్**



**కాకినాడ, నవంబర్ 2 (వార్తా ప్రభ) :** జాతి సమైక్యతను చాటుకునేందుకు వన సమారాధనలు దోహదపడతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్లో ఈనెల 17న జరగనున్న శెట్టిబలిజ వన సమారాధన గోడ పత్రికను మంత్రి సుభాష్, పార్లమెంటు సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, బీసీ నాయకులు నురుకుర్తి వెంకటేశ్వర్లు, చొల్లంగి వేణుగోపాల్, వాసంశెట్టి రాజేశ్వరరావు, గుత్తుల శ్రీను, వాసంశెట్టి అంజిబాబు, కుడిపూడి సత్తిబాబు, పెంకే శ్రీనివాస బాబాల ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా ఏడాదికి ఒకసారి నిర్వహించుకునే వన సమారాధనలో కుటుంబ సభ్యులతో పాల్గొని క్షేమ సమాచారాలు తెలుసుకొని, జాతి ఐక్యత, చాటుకునే వీలుంటుందన్నారు. కొంతమంది నాయకులు కులాల మధ్య కుంపటి పెట్టి శెట్టి బలిజ జాతి ఐక్యతను దెబ్బతీస్తున్నారని, అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. జాతి ఐక్యతకు భంగం కలిగించే అలాంటి వ్యక్తులను దూరంగా పెట్టాలని పిలుపునిచ్చారు. ఒకే చోట అందరూ కలిసి ఐక్యతను సాటి చెప్పడమే ధ్యేయంగా వన సమారాధన జరగాలని కోరారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ శెట్టిబలిజ వర్గానికి చెందిన ప్రజలు సామాజిక వెనుకబాటు, విద్యారంగంలో వెనకబడి ఉన్నారన్నారు. ఐక్యత లోపం, ఇతర కారణాలవల్ల తమ జాతి ప్రజలు ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. ఐక్యత కోసం ఏర్పాటుచేసిన ఈ వన సమారాధనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తొలుత శెట్టి బలిజ జాతి పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి మంత్రి సుభాష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రామ పల్లంరాజు, రాయుడు దుర్గ, వెంకటలక్ష్మి పలువురు బీసీ సంఘ నేతలు పాల్గొన్నారు. అనంతరం కార్మిక శాఖ మంత్రి సుభాష్ను పలువురు నేతలు ఘనంగా సత్కరించారు

# నూజివీడు ట్రిపుల్ ఐటీలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం




**నూజివీడు,నవంబర్ 2 (వార్తాప్రభ) :** నూజివీడు ట్రిపుల్ ఐటీలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రెడ్ క్రాస్ వారి సహకారంతో ఎన్.ఎస్.ఎస్, హెల్పింగ్ హ్యాండ్స్ ల సమన్వయంతో జరిగిన ఈ శిబిరంలో దాదాపు 100 విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్తదాన కార్యక్రమాన్ని నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య ఎస్ అమరేంద్ర కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, విద్యార్థులకు రక్తదాన ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యమంలో నూజివీడు ట్రిపుల్ ఐటీ పరిపాలనాధికారి డా. బి. లక్ష్మణ్ రావు, రెడ్ క్రాస్ రాష్ట్ర కోర్డినేటర్ బి.వి.ఎస్. కుమార్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీదేవి, హెల్పింగ్ హాండ్స్ ప్రెసిడెంట్ బ్రహ్మస్వాములు, ఎన్.ఎస్.ఎస్ విభాగ సమన్వయ కర్త శ్రావణి, డీ.ఎస్.డబ్ల్యు లు, చీఫ్ వార్డెన్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.వి.లక్ష్మణ్ రావు, బొత్స శ్రీనివాసరావు, సీతాపతి రావు, జాజుల మధు, నిరంజని, కృష్ణ, తులసి తదితరులు పాల్గొన్నారు. హెల్పింగ్ హాండ్స్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్, హెల్పింగ్ హ్యాండ్స్ విభాగాలను డైరెక్టర్ అమరేంద్ర , పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు అభినందించారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణి చేయుచున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణి కార్యక్రమాన్ని.. గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము, మాజీ శాసన సభ్యులు రావి వెంకటేశ్వరావు ల పిలుపు మేరకు గుడివాడ -36వ వార్డు నాగవరప్పాడు నందు మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మెరుగుమాల బ్రహ్మయ్య, దాసరి సురేష్, సచివాలయ అడ్మిన్ సెక్రటరీ ప్రసన్నవల్లి తో కలిసి పింఛను పంపిణి చేస్తున్న దృశ్యం.. -గుడివాడ, నవంబర్ 2 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188